



www.aksharamtelugudaily.com

సుఘం

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 21 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 305 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ



● 2లో

## మీరో మేమో ఎన్నికల్లో

# తేల్చుకుందాం రండి

**లోక్‌సభ ఎన్నికల్లో నిశానీ లేకుండా చేస్తాం**

**నేనేమీ అయ్య పేరు చెప్పుకుని మంత్రిని కాలే**

**కార్యకర్తగా మొదలెట్టి 20 ఏళ్లలో సీఎంనైన**

**పులిని మా కార్యకర్తలే చెట్టుకు వేలాడదీస్తరు**

**కేసీఆర్ పరిపాలన దశాబ్ద కాలపు పీడకల**

**ఆ కుటుంబం చెర నుంచి విముక్తి కల్పించాం**

**మూసీ అందాలను తిలకించేందుకు**

**ప్రపంచపర్యాటకులు హైదరాబాద్ వచ్చేలా చేస్తా**

**బ్రిటన్ ప్రవాసుల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 20(అక్షరం న్యూస్):**
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసను చిత్తుగా ఓడించి, వాళ్ల నిశానీయే లేకుండా వంద మీటర్ల గొయ్యి తీసి పాతి పెడతానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి మీ నాయకత్వమా? మా నాయకత్వమా అన్నది వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే తేల్చుకుందాం రమ్మని బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులకు సవాల్ విసిరారు. ఈ నెల 26న ఇంద్రవెల్లిలో మొదలు పెట్టి.. రాష్ట్రం నలుమూలలా సుడిగాలి పర్యటన చేయనున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం రాత్రి ఆయన లండన్‌లోని ప్రవాస తెలంగాణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉద్వేగభరితంగా మాట్లాడారు. తన ప్రసంగంతో లోక్‌సభ ఎన్నికల శంఖాన్ని పూరించారు. అభివృద్ధి, సుపరిపాలన వైపు రాష్ట్రాన్ని నడిపించాలన్న ఆలోచనతో అందర్నీ సమన్వయం చేసుకుంటూ తాము ముందుకు వెళుతుంటే బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని రేవంత్ మండిపడ్డారు. "అసెంబ్లీ సమావేశాలు మొదలు పెట్టిన రోజే.. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తరా అంటూ బిల్లా రంగాలు మాట్లాడుతున్నరు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలను బొక్క బోర్లా పడేసి బొక్కలు ఇరగ్గొట్టినా వారికి బుద్ధి రాలేదు" అంటూ కేటీఆర్, హరీశ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "పులి అంట. ఇంట్ల పండుకున్నదంట.. లేచి వస్తుందంట! నేను కూడా దాని కోసమే చూస్తున్న! బిడ్డా... మా దగ్గర బోను..

మిగతా 2 లో..

## అయోధ్యలో కల్లోలం

# సృష్టిస్తాం..

### పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే బెదిరింపు..!

ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న వేళ.. ఉగ్రవాద సంస్థల నుంచి వరుసగా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని ఇప్పటికే ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద ముఠా జైషే మహ్మద్ కూడా అయోధ్యలో కల్లోలం సృష్టిస్తామని బెదిరింపులకు పాల్పడింది.బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనలను ప్రస్తావిస్తూ కల్లోల పరిస్థితులు తప్పవని హెచ్చరించింది. దాంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. అయోధ్యలో హైఅలర్ట్ ప్రకటించాయి. ప్రస్తుతానికి పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, భద్రతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని నిఘా వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది జనవరి 26 సందర్భంగా కూడా జైషే ఇలాంటి బెదిరింపులకు పాల్పడింది.రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఉత్తర్‌ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ఇటీవల ముగ్గురు ఖలిస్థానీ సానుభూతిపరులను అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలోనే పన్నూ శుక్రవారం హెచ్చరికలు పంపాడు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో విధ్వంసం సృష్టిస్తామని, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామని బెదిరించాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# కరెంటు బిల్లులు కట్టొద్దు

**-ప్రజలారా.. ఆ బిల్లులను సోనియాకు పంపుదాం**

**-హైదరాబాద్‌లో అందరికీ ఉచిత విద్యుత్తు ఇవ్వాలి**

**-కిరాయిదారులకూ గృహజ్యోతి అమలు చేయాలి**

**-ఎన్నికల అనంతరం బీజేపీ, కాంగ్రెస్ కలుస్తాయ్**

**-రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్ షిండే అవుతారు**

**-రేవంత్, అదానీ ఒప్పందాలను బయటపెట్టాలి**

**-హైదరాబాద్, సికింద్రాబాద్ సమీక్షలో కేటీఆర్**

**హైదరాబాద్, జనవరి 20(అక్షరం న్యూస్):**
జనవరి నెల కరెంటు బిల్లులను ప్రజలెవరూ కట్టవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్తు పథకం గృహజ్యోతి హామీని నెరవేర్చే దాకా కట్టొద్దని సూచించారు. కరెంటు బిల్లులు అడిగే అధికారులకు ముఖ్యమంత్రి చెప్పిన మాటలను చూపించాలన్నారు. సోనియా గాంధీ బిల్లు కడుతుందని ఎన్నికల సమయంలో చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. కరెంటు బిల్లులను సోనియా గాంధీ ఇంటికి పంపాలన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు

మిగతా 2 లో..




# చెరువులను బాగుచేయాలి



**-మోరంచపల్లి బాధితులకు సాయమెప్పుడు?**

**-కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గండ్ర, దొంతి మాధవరెడ్డి**

**-వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై**

**-మంత్రి పొంగులేటి సమీక్ష**

**-సురేఖ, సీతక్క, పొన్నం హాజరు**

**-పోలీసు పహారాలో సమీక్ష**

**-మీడియాకు అనుమతి నిరాకరణ**

**హన్మకొండ, జనవరి 20(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, అధికారుల తీరుపై సొంతపార్టీ ఎమ్మెల్యేలే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు సాగునీరు ఇవ్వకుంటే రైతులు ఉరికిస్తారని హెచ్చరించారు. హనుమకొండ కలెక్టరేట్‌లో శనివారం వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల సమీక్ష సమావేశం జరిగింది. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో కలిసి వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి

మిగతా 2 లో..

## డివైడర్‌ను ఢీకొన్న కారు

# ముగ్గురి దుర్మరణం



గద్వాల అర్బన్, జనవరి 20 : కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన నరేశ్ (23), పవన్ (28), ఆంజనేయులు (50), గోవర్ధన్, నవీన్, మహబూబ్ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు దవాఖానలో పనిచేస్తున్నారు. శుక్రవారం వైద్యశాలకు చెందిన డాక్టర్ కూతురి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు.విందులో పాల్గొన్న వీరు అర్ధరాత్రి సమయంలో వైద్యుడికి చెందిన ఎలక్ట్రిక్ కారుకు చార్జింగ్ పెట్టి ఉంచగా.. అతడి అనుమతి లేకుండానే వాహనం తీసుకొని ఆరుగురు గద్వాల నుంచి ఎర్రవెల్లి వైపు బయలుదేరారు. కారును మహబూబ్ అతివేగంగా నడపడంతో జమ్మిచేడ్ సమీపంలోకి

# పారదర్శకంగా ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్

**అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచన**

**బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష**



**హైదరాబాద్, జనవరి 20(అక్షరం న్యూస్):**
భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పారదర్శకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండేలా రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్) అలైన్‌మెంట్‌ను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అధికారులకు సూచించారు. శనివారం ఆయన సచివాలయంలో ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి 2024-25 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై ఉన్నతాధికారులతో చర్చించారు.ట్రిపుల్‌ఆర్ భూసేకరణతోపాటు నల్లగొండ, హైదరాబాద్ కలెక్టరేట్లు,

మిగతా 2 లో..



● 2లో

# ఆర్టీసీ ఉద్యోగుల బీమా రూ.కోటి

ప్రీమియం చెల్లించకుండానే 1.12 కోట్ల వరకు బీమా వర్తింపు

యూబీఐతో టీఎస్‌ఆర్టీసీ ఒప్పందం

# మధ్యాహ్న భోజనానికి రూ.97 కోట్లు విడుదల



**హైదరాబాద్, జనవరి 20(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలుకు విద్యాశాఖ రూ. 97 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అధికారులు శనివారం తెలిపారు. 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమకూర్చేందుకు మూడు రోజుల క్రితం రూ.27 కోట్లు విడుదల చేయగా, 1 నుంచి 8 తరగతుల వారికి తాజాగా రూ.70 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా రూ.97 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ నిధులను ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఖర్చు చేయనున్నారు.

# కరెంటు బిల్లులు కట్టొద్దు

అందించాలని డిమాండ్ చేశారు. గృహ జ్యోతి కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని, కిరాయి ఇండ్లలో ఉండే వాళ్ళకి కూడా ఉచిత విద్యుత్తు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసిపోతాయని, రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్ షిండేగా మారతారని చెప్పారు. ఆయన రక్తమంతా బీజేపీదేనని, తెలంగాణలో చోటా మోడీగా రేవంత్ మారారని అన్నారు వ్యాఖ్యానించారు. టీఆర్ఎసను వంద మీటర్ల లోపల బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకోవచ్చుకానీ వంద రోజుల్లో నెరవెరుస్తామన్న హామీల సంగతి ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు.

అహంకారంతో మాట్లాడిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను బీఆర్ఎస్ పార్టీ తన ప్రస్థానంలో చాలామందిని చూసిందని అన్నారు. 'మఖలో పుట్టి పుబ్బలోపోయే పార్టీగా బీఆర్ఎసను రేవంత్ వంటి వాళ్లు చాలామంది అన్నారు. అయినా రెండున్నర దశాబ్దాలపాటు పార్టీ నిలబడి చాలామందిని మట్టికరిపించింది" అని పేర్కొన్నారు. "తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతావ్ … తెలంగాణ తెచ్చినందుకా తెలంగాణను డెవలప్ చేసినందుకా మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా" అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ రోజు ఆయన కోసం వెంటపడుతున్నారని ఎద్దేవా చేశారు. స్విట్జర్లాండ్‌లో వారి మధ్య జరిగిన ఒప్పందాలు, అసలు లోగుట్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు.డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని అన్న రేవంత్ ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్‌గా మారారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదని 420 హామీలని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేసేదాకా వెంటాడతామని కేటీఆర్ హెచ్చరించారు.

ఫ్రాడ్ కంపెనీతో 8 వేల కోట్ల ఒప్పందమా?

సీఎం రేవంత్ దావోసలో ఒప్పందం కుదుర్చుకున్న గోడి ఇండియా ఓ ఫ్రాడ్ కంపెనీ అని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. శనివారం తెలంగాణభవన్‌లో పార్టీ నేత దాసోజు శ్రావణ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న గోడి ఇండియా సంస్థతో సీఎం రూ.8 వేల కోట్ల ఒప్పందాలు ఎలా కుదుర్చుకుంటారని, దీనిపై తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# చెరువులను బాగుచేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.

ఎమ్మెల్యేలు, ఆరు జిల్లాల కలెక్టర్లతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పోలీసు పహారా మధ్య జరిగిన ఈ సమావేశానికి మీడియాను అనుమతించ లేదు. పలువురు ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ఉన్నదున్నట్లుగా మాట్లాడారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం భూపాలపల్లి, నర్సంపేట నియోజకవర్గాల్లో సాగునీటి సరఫరా అంశంపై ఈ సెగ్మెంట్ల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, దొంతి మాధవరెడ్డి మంత్రుల ముందే అసంతృప్తి వ్యక్తం చేశారు.

నర్సంపేట నియోజకవర్గంలోని పాకాల ఆయకట్టుకు యాసంగిలో నీళ్లు ఇచ్చే విషయంలో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే దొంతి కోరారు. చెరువుల కింద ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేలా భరోసా కల్పించాలని, అధికార యంత్రాంగం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోనూ సాగునీటి సరఫరాకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అసంతృప్తి వ్యక్తం చేశారు.

"గత జూలైలో వచ్చిన భారీ వర్షాలతో భూపాలపల్లి నియోజకవర్గంలో బాగా నష్టం జరిగింది. 70 చెరువులకు మరమ్మతులు అవసరం ఉన్నది. చెరువులకు మరమ్మతులు చేసి నీళ్లు ఇయ్యాలి. లేకుంటే రైతులు ఉరికిస్తరు. వరదలతో మోరంచపల్లి ఊరు మొత్తం మునిగిపోయింది. ఐదుగురు చనిపోయారు. అంతా కొట్టుకుపోయింది.

వరదలు వచ్చి ఇన్ని నెలలైనా ఆ ప్రాంతం వాళ్లకు ఎలాంటి సాయం అందించలేదు. మళ్లీ వానాకాలం వచ్చేటట్టు ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం తరపున ఏదో ఒకటి చేయాలి. గొర్లవీడు ఇందిరాసాగర్ ప్రాజెక్టును త్వరగా కట్టాలి. చెరువులను బాగు చేసి నీళ్లు నింపాలి" అని కోరారు. ఎండాకాలంలో తాగునీటి సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

పోలీసు పహారా

మంత్రుల సమీక్ష సమావేశం సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మొత్తం పోలీసులతో నిండిపోయింది. ఆరు జిల్లాలకు చెందిన వందల మంది పోలీసులు హనుమకొండ కలెక్టరేట్‌లోనే ఉన్నారు. గతంలో ముఖ్యమంత్రులు వచ్చినప్పుడు సైతం లేనంతమంది పోలీసులు మంత్రుల పర్యటనలో ఉండడంపై వరంగల్ నగర ప్రజలు చర్చించుకున్నారు. హైదరాబాద్ మార్గంలో వరంగల్ నగర శివారు నుంచి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు అడుగడుగునా పోలీసులు ఉన్నారు.

సమీక్షలో కాంగ్రెస్ నేతలు

ప్రభుత్వపరంగా నలుగురు మంత్రులు నిర్వహించిన సమీక్ష సమావేశం ఎమ్మెల్యేలకు మాత్రమే అని చెప్పినా కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున పోటీచేసి ఓడిపోయిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమీక్షలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల ప్రతిపాదనలు పట్టించుకోని మంత్రులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధిపై సమీక్షలో పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు అవసరమైన పనుల మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలను మంత్రులు పెద్దగా పట్టించుకోలేదు. కొత్త పనుల సంగతి ఇప్పుడు వద్దని, బడ్జెట్ తర్వాత చూద్దామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మంజూరుచేసిన పనులలో 70 శాతం వరకు పూర్తయిన వాటిని మాత్రమే కొనసాగించాలని చెప్పారు. మిగిలిన అన్ని పనులను సమీక్షించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.10 కోట్ల చొప్పున నిధులు ఇస్తున్నదని, ప్రాధాన్యత ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ఎమ్మెల్సీలకు ఆహ్వానం లేదు

ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యేలను తప్ప ఎవరినీ ఆహ్వానించలేదు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, మేయర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్లను ఈ సమావేశానికి ఆహ్వానించకపోవడంపై అధికారుల్లోనూ చర్చ జరిగింది. ప్రభుత్వపరంగా జరిగిన సమావేశానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమైంది.

# మీరో మేమో ఎన్నికల్లో తేల్చుకుందాం రండి

వల ఉన్నయి. రమ్మను చెట్టుకు వేలాడగడతరు. ఆ బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటరు. ఆ మాటలేంది? ఆ అహంకారమేందీ? ఆ బలుపేంది? అధికార మదం ఇంకా దిగినట్లు లేదు. వచ్చే ఎన్నికల్లో ఆ బలుపును దించే పని కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటరు" అంటూ వ్యాఖ్యానించారు. తానేమీ ఆషామాషీగా సీఎం కాలేదని, సామాన్యరైతు కుటుంబంలో పుట్టానని, కార్యకర్తగా మొదలెట్టి ఇరవయ్యేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాకు చేరుకున్నానని చెప్పారు. కేటీఆర్ లాగా తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయి, విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు రాలేదన్నారు. రాష్ట్రాభివృద్ధినే మనసులో పెట్టుకుని తాము పని చేస్తున్నట్లు చెప్పారు.

తన పోటీ ఏపీ, తమిళనాడు, కర్ణాటక లాంటి పక్క రాష్ట్రాలతో కాదని రేవంత్ చెప్పారు. తన పోటీ ప్రపంచంతోనేనని స్పష్టం చేశారు. "ప్రపంచంతోనే పోటీ పడే హైదరాబాద్ నగరం, ఐటీ హబ్, ప్రపంచానికే వ్యాక్సిన్లు ఎగుమతి చేసే జినోమ్ వ్యాలీ, అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్, ఐటీ పార్కు.. ఇంత సంపద పెట్టుకుని ప్రపంచంతోపోటీ పడటం తప్పా?" అంటూ ప్రశ్నించారు. అలాగే పక్క రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తుంటే అభినందించడంలోనూ తాను ముందుంటానన్నారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న ఒక కుటుంబం చెర నుంచి తెలంగాణ తల్లికి విముక్తి కల్పించామని చెప్పారు. దశాబ్ద కాలపు పీడకలగా మారిన కేసీఆర్ పాలనను బంగాళాఖాతంలో విసిరేశామన్నారు. గడిచిన 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో, ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూ వచ్చాను కాబట్టే ప్రజలు తెలంగాణ రాష్ట్ర సీఎంగా తనకు అవకాశం ఇచ్చారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రవాసులను రేవంత్ కోరారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పరిపాలనపైన దృష్టి పెట్టానని, రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారుల బృందంతో దావోసకు వచ్చానని చెప్పారు. 48 గంటల్లో రూ.40వేల కోట్ల పెట్టుబడులు సాధించడం తమ ప్రభుత్వంపై అంతర్జాతీయ సంస్థలకు, పెట్టుబడిదారులకు కలిగిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. దేశ సరిహద్దు దాటిన తర్వాత రాజకీయాలు మాట్లాడకూడదని అనుకున్నానని, నాలుగు రోజులుగా తండ్రీ, కొడుకు, అల్లుడు కలిసి ప్రజా ప్రభుత్వంపైన చేస్తున్న దాడులు చూశాక రాజకీయాలు మాట్లాడక తప్పడం లేదన్నారు. కుటుంబం కోసం రాష్ట్రాన్ని ఫణంగా పెట్టి రూ.లక్షల కోట్లు దోపిడీ చేసిన వాళ్లు ఇప్పుడు అభివృద్ధి గురించి చర్చ జరగొద్దు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరించొద్దంటూ అడ్డం పడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు తెలంగాణ మీద పెట్టిన అప్పు రూ.72 వేల కోట్లయితే.. ఒకే ఒక్క కుటుంబం ఈ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి.. ఆ దరిద్రాన్ని రాష్ట్రం నెత్తిన పెట్టిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న లక్ష్యంతోనే ముందుకు వెళుతున్నట్లు ప్రకటించారు.

థేమ్స్‌తో పోటీ పడేలా మూసీ ప్రాజెక్టు

ఒకప్పుడు థేమ్స్ నది పరిసరాల్లో కలుషిత వాతావరణం ఉండేదని, ప్రజల సహకారంతోఈ నదిని పర్యాటక, వ్యాపార కేంద్రంగా బ్రిటన్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలో మూసీ నది కాలుష్యంతో మురికి కూపంగా మారిందని, థేమ్స్‌తో పోటీ పడేలా మూసీ ప్రాజెక్టు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో బ్రిటన్ పర్యటనకు వచ్చానని వివరించారు. వచ్చే మూడేళ్లలో మూసీని థేమ్స్ నదిలా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ప్రపంచంలోని పర్యాటకులందరూ మూసీ నది అందాలను తిలకించడానికి హైదరాబాద్‌ను సందర్శించేలా చేస్తామని రేవంత్ చెప్పారు. గోల్కొండ, చార్మినార్, కుతుబ్‌షాహీ టూంబ్స్ వంటి చారిత్రక వారసత్వ సంపదను ప్రపంచానికి పరిచయం చేసే బాధ్యతను తీసుకుంటా మని ప్రకటించారు. హైదరాబాద్‌కు అంబాసిడర్లుగా మారాలని లండన్ ప్రవాసులను కోరారు. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు 4వేల కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ దేశ ప్రజల బాధలు విన్నారని, దాని ఫలితంగానే కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చాయని గుర్తు చేశారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. భాష, మతం, ప్రాంతం, ఆహారపుటలవాట్ల పేరిట దేశాన్ని చీల్చే ప్రయత్నం కొందరు చేస్తున్నారని, రాహుల్‌గాంధీ దేశాన్ని జోడించే ప్రయత్నంలో ఉన్నాన్నారు.

బిగ్‌బెన్ సందర్శించిన రేవంత్

పర్యాటక అభివృద్ధి ద్వారా నగరంలో పేదల ఆదాయం పెంచడం, ఉపాధి కల్పించడం గురించి ఆలోచిస్తున్న సీఎం రేవంత్ శనివారం ఆ కోణంలోనే లండన్‌లో పలు స్మారక కేంద్రాలను, చారిత్రక కట్టడాలను సందర్శించారు. బిగ్‌బెన్, లండన్ ఐ, టవర్ బ్రిడ్జ్ ఎట్ ఆల్ కట్టడాలను తిలకించారు. ఆ దేశ పురోగతిలో పర్యాటక కేంద్రాల పాత్రను అడిగి తెలుసుకున్నారు. సీఎంతో పాటు సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రపాలి తదితరులున్నారు.

# పారదర్శకంగా ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్

వివిధ ఆర్వోబీలు, ఆర్‌యూబీలు, వీయూబీల నిర్మాణం, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్ నెట్‌వర్ పెంపునకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న ఆర్‌అండ్‌బీ శాఖ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. రాష్ట్రంలో సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్)తో చేపట్టే నిర్మాణాలకు భూసేకరణలో ఇబ్బందులు రాకుండా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని మంత్రి కోమటిరెడ్డి చేసిన విజ్ఞప్తికి అంగీకారం తెలిపారు.

చిన్న సినిమాలకు అడ్డంకులు తొలగించాలి

సినిమాటోగ్రఫీ శాఖపై జరిగిన చర్చలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. చిన్న సినిమాల విడుదలకు ఎదురవుతున్న ప్రతిబంధకాలను తొలగించాలని, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి కేటాయించిన భూములను కాపాడలని అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల వ్యసనానికి వ్యతిరేకంగా చేపట్టే ప్రచారంలో పాల్గొనేలా సినీ ప్రముఖులను ఒప్పించేందుకు ప్రయత్నించాలని సూచించారు. సినీ కళాకారులకు అందించే నంది పురస్కారాలపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

థియేటర్లలో చిరుతిళ్ల ధరలను నియంత్రించాలి

సినిమా హాళ్లలో చిరుతిళ్లను భారీ రేట్లకు అమ్మకుండా చర్యలు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి అధికారులను ఆదేశించారు. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లోని థియేటర్లలో చిరుతిళ్ల ధరలు వందల రెట్లు అధికంగా ఉంటున్నాయని, దీనిపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్‌అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటి సీఎం సెక్రటరీ కృష్ణభాసర్, ఈఎన్సీలు రవీందర్‌రావు, గణపతిరెడ్డి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు
# ముగ్గురి దుర్మరణం

రాగానే అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టింది. కారు దెబ్బతినడంతో అందులోని నరేశ్, పవన్, ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ

తెలంగాణకు భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విదేశీ పర్యటన సాగుతోంది. దాదాపు రూ. 40 వేల కోట్ల పెట్టుబడుల కోసం దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వార్షిక సమావేశాల్లో ఆయా సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కదుర్చుకుంది. దానికి కొనసాగింపుగా మరిన్ని పెట్టుబడులను ఆకర్శించడానికి మంత్రి శ్రీధర్ బాబు సౌదీ అరేబియా దేశంలో పర్యటిస్తున్నారు. జెడ్డాలో రేపు (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు ప్రముఖ ఇన్వెస్ట్ మెంట్ కంపెనీ సెడ్కో కేపిటల్స్ ప్రతినిధులతో సమావేశమవుతారు. 10 గంటల నుంచి 11 గంటల వరకు జెడ్డా ఛాంబర్స్ తో భేటీ జరుగుతుంది. అనంతరం ఆహార ఉత్పత్తుల దిగ్గజ సంస్థ అయిన సవోలా గ్రూప్ సీఈవో వలీద్ ఫతానాతో మంత్రి శ్రీధర్ బాబు చర్చలు జరపనున్నారు.

వరుస కార్యక్రమాలు.. ప్రముఖులతో భేటీలు..

మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి ఒంటిగంట వరకు సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సీఈవో, బోర్డ్ సభ్యులతో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అవుతారు. ఆ తర్వాత పట్రోమిన్ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ఆ సంస్థ ప్రతినిధులతో తెలంగాణలో పెట్టుబడులుపై చర్చిస్తారు. మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు బట్టర్జీ హోల్డింగ్ కంపోనీ చైర్మన్ మాజెన్ బెట్టర్జీతో సమావేశమవుతారు. అరాంకో సంస్థ ప్రతినిధులతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. అనంతరం రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు షెరటన్ హోటల్ లో జరిగే ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ రోడ్ షో లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి గానూ ఉన్న అనువైన సానుకూల వాతావరణం గురించి మంత్రి శ్రీధర్ బాబు వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాలు, ఇతర సహాయ సహకారాల గురించి అవగాహన కల్పిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై చర్చలు జరుపుతారు. మంత్రి శ్రీధర్ బాబు వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి ఉంటారు.

# ఆర్టీసీ ఉద్యోగుల బీమా రూ.కోటి

**హైదరాబాద్, జనవరి 20(అక్షరం న్యూస్):**
ఆర్టీసీ ఉద్యోగుల ప్రమాద బీమా 40 లక్షల నుంచి కోటికిపైగా పెరిగింది. ఈ మేరకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ)తో సంస్థ శనివా రం ఒప్పందం చేసుకున్నది. హైదరాబాద్‌లో ని బస్‌భవన్‌లో ప్రమాద బీమా పెంపుపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాసర్‌రావు ఒప్పందం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి బీమా వర్తించనున్నది. యూబీఐ సూపర్ శాల రీ సేవింగ్ అకౌంట్ (యూఎస్ఎస్ఏ) కింద కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. రూపే కార్డుతో మరో 12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా 1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను బాధిత కుటుంబాలకు సంస్థ అందించనున్నది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి బీమా అమల్లోకి రానున్నది.

ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ.. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు 40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఇకపై వాటితో సంబంధం లేకుండా ప్రతి ఒక సిబ్బందికి కోటి బీమా వర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సీవోవో రవీందర్, ఈడీలు కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్, వినోద్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వయిజర్ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, యూబీఐ జనరల్ మేనేజర్ కృష్ణన్, డిప్యూటీ జోనల్ హెడ్‌లు రవికుమార్, అర్వింద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో సర్వేయర్

## 8 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వశ్యానాయక్




కల్వకుర్తి రూరల్, జనవరి 20 : భూ సర్వేకు సంబంధించిన రిపోర్టు ఇవ్వడానికి లంచం తీసుకుంటూ సర్వేయర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో శనివారం సాయంత్రం చోటుచేసుకున్నది. ఏసీబీ మహబూబ్‌నగర్ డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ తెలిపిన వివరాల మేరకు.. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం లింగారెడ్డిపల్లికి చెందిన సిరాజ్ తన భూమిని కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న డివిజన్ సర్వేయర్ వశ్యానాయక్‌తో సర్వే చేయించారు.భూమి కొలతలకు సంబంధించిన రిపోర్ట్ ఇవ్వాలని కోరగా వశ్యా నాయక్ రూ.10 వేలు డిమాండ్ చేశాడు. చివరకు రూ.8 వేలకు ఒప్పందం కుదిరింది. శనివారం సాయంత్రం సర్వేయర్ వశ్యానాయక్‌కు రూ.8 వేలు ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ తెలిపారు.

# కేఆర్ఎంబీకి ఇస్తామని చెప్పలేదు

**ప్రాజెక్టుల అప్పగింతపై కేంద్రానికి హామీ ఇవ్వలేదు**
**కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందనడం అవాస్తవం**
**ఈ విషయంలో గతంలోనే తప్పు జరిగింది**
**మేడిగడ్డ డ్యామేజీ అనుకున్నదానికన్నా పెద్దది**
**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 20(అక్షరం న్యూస్):**

కృష్ణా సాగునీటి ప్రాజెక్టులను కృష్ణాబోర్డుకు అప్పగిస్తామని తమ ప్రభుత్వం కేంద్రానికి హామీ ఇవ్వలేదని, ఇస్తామని కూడా చెప్పలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు. శనివారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ%ా%ఈ విషయంపై గతంలోనే తప్పు జరిగిందని అన్నారు. ఈ అంశాన్ని శాసనసభలో చర్చకు పెడతామని తెలిపారు.ఇటీవల కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను తాను, సీఎం రేవంత్‌రెడ్డి కలిసినప్పుడు కృష్ణా ప్రాజెక్టులను యథావిధిగా ఉంచాలని కోరినట్టు చెప్పారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి..రెండు రాష్ట్రాల సీఎంలు కలిసి అపెక్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకుంటే కేంద్రం ఆలోచనను చెప్తామని అన్నట్టు వెల్లడించారు. గత సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ గంటల కొద్ది మాట్లాడుకొని ఏం చేశారని ప్రశ్నించారు.పదేండ్లలో కృష్ణా నీటివాటా ఎందుకు తగ్గిందని నిలదీశారు. గ్రావిటీ ద్వారా వచ్చే కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల పరిస్థితి ఏంటని విలేకరుల ప్రశ్నించగా గతంలో ఎలా ఉన్నదో ఇప్పుడు అలాగే ఉన్నదని తెలిపారు. మేడిగడ్డలో ఊహించినదానికన్నా ఎక్కువ నష్టం జరిగిందని చెప్పారు.డిజైన్, నిర్మాణ లోపంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. మేడిగడ్డలో ఏం జరిగిందో తేల్చేందుకు ఇంకా సమయం పడుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు మూలాలే కూలిపోయే పరిస్థితి ఉన్నదని తెలిపారు. ఇందుకు సంబంధించి కొన్ని ఫొటోలు తనకు అందాయని, వీటిని త్వరలోనే విడుదల చేస్తామని వెల్లడించారు.

# పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా...!!

- రోడ్డున పడుతున్న నిరుపేద కుటుంబాలు
- జాడపత్తా లేని అధికారులు
- గుడుంబా బెల్లం ఎక్కడినుండి వస్తుంది...?

**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 20/అక్షరం న్యూస్:-**

ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.దీంతో పచ్చని సంసారంలో చిచ్చులు మొదలవుతున్నాయి.గత కొంతకాలంగా గుడుంబా క్రయవిక్రయాలు జోరుగా సాగుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు కనీసం కన్నెత్తైనా చూడడం లేదు.కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాలను గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులు చెప్పుకొస్తున్నప్పటికీ గ్రామాలలో గుడుంబా తయారు చేయడం విక్రయించడం తండాలలో,వివిధ గ్రామాలలో నేటికీ జరుగుతుందనడంలో అతిశక్తి లేదు.గుడుంబా తయారీ కేంద్రాలు రోజురోజుకీ పెరిగి సారాను గ్రామాలలో దర్జాగా అమ్ముతున్నారంటూ మహిళామనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కల్తీ గుడుంబాను సేవిస్తున్న గుడుంబా ప్రియులు అనారోగ్య పాలవుతూ ప్రాణాలను కోల్పోతున్న ఎక్సైజ్,పోలీస్ అధికారులు దాడులు కానీ కేసులు కానీ నమోదు చేయడం లేదని మహిళలు మండిపడుతున్నారు.ఎక్సైజ్ అధికారులు అమాస పున్నానికొకసారి దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు.మండలంలో గుడుంబా తయారీ కేంద్రాలను నివారించడంలో ఎక్సైజ్ అధికారులు విఫలమవుతున్నారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ ఎనీ టైం గుడుంబా దొరకడం మూలాన గుడుంబా ప్రియులు సారాను సేవించి అనారోగ్యం పాలై లివర్ సంబంధిత వ్యాధులతో హాస్పటల్ చుట్టూ తిరుగుతూ సర్వం ఆస్తులను తాకట్టు పెట్టిన నయం కాక మృత్యువాత పడుతున్నారని మహిళలు బోరున విలపిస్తున్నారు. దీంతో ఆ కుటుంబాల పిల్లలు అనాధలై రోడ్డున పడి నానా ఇబ్బందులు పడుతున్న ఎక్సైజ్ అధికారులకు చెవిలో పేను కుట్టినట్టు కూడా కావడం లేదంటూ మహిళా సంఘాలు మండిపడుతున్నాయి.అసలు గుడుంబా బెల్లం ఎక్కడ నుండి వస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.గుడుంబా బెల్లాన్ని అక్రమంగా రవాణా చేయడం నిఘా కేంద్రాల నడుమ ఎలా సాధ్యమవుతుందని పలువురు అధికారులను నిలదీస్తున్నారు.బెల్లం అక్రమ రవాణా చేసే అక్రమార్కులు సంబంధిత అధికారులకు థాయిలాలు ఇచ్చి వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి ప్రజల ప్రాణాలను కాపాడాలని,ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే గుడుంబా స్థావరాలపై ఉక్కు పాదం మోపాలని మండలంలోని మహిళలు ఈ సందర్భంగా కోరుతున్నారు...



# అయోధ్యలో రాములోరి విగ్రహ పునః ప్రతిష్ఠ రోజు.. స్కూళ్లు సెలవు ప్రకటించాలి...!

**పాఠశాల యాజమాన్యాలకు వినతి పత్రం అందించిన బిజెపి శ్రేణులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 20 (అక్షరం న్యూస్):**

అయోధ్యలో రాములవారి పూణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా జాతి యావత్తూ 500 ఏళ్ల తరువాత జరుపుకునే మహా వేడుక సందర్భంగా కుటుంబ సమేతంగా ఈ వేడుక జరుపుకోవాలని అనుకుంటున్న హిందువుల మనోభావాలను గౌరవించి తేది 22/01/24(సోమవారం) రోజున వేములవాడ ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలకు సెలవు ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన ట్రస్మ ప్రైవేట్ స్కూల్స్ కాలేజీల యాజమాన్యాలకు వినతి పత్రం ద్వారా కోరారు.దీనికి గాను వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, పిన్నింటి హనుమండ్లు, వివేక్ రెడ్డి, నామాల శేఖర్, సగ్గు రాహూల్, తేజా గౌడ్, లక్ష్మణ్ కార్యకర్తలు పాల్గొన్నారు..

# కల్తీ కల్లు తో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్.





**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి జనవరి 20 అక్షరం న్యూస్:**

ఇటివల కల్తికల్లు తాగి మృతి చెందిన అడ్డగుంటపల్లి, ఎన్టీఆర్ నగర్లకు చెందిన మామిడి రమేష్,నవీన్ కుటుంభాలను శనివారం మాజీ శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరమర్శించారు.మృతుల కుటుంబాలను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు.కల్తీ కల్లు సేవించి ఇద్దరు మృతి చెందిన ఘటన దురదృష్టకరమన్నారు.కార్పోరేటర్ కొమ్ము వేణు గోపాల్,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అచ్చేవేణు చెలకలపల్లి శ్రీనివాస్,తిరుపతి,దేవరాజ్ ఉన్నారు.

# నామ అంటేనే అభివృద్ధి...

**నామ బడుగు బలహీన వర్గాలు, పేదల పెన్నిధి ..**
**నామ ను మళ్లీ గెలిపించుకుందాం..**
**నామ ను మళ్లీ గెలిపించుకోవడం ద్వారా**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి..**
**ఎంపీ గా, ట్రస్టీ గా విస్తృతమైన సేవలు..**
**కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్ లో**
**నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ..**



**ఖమ్మం/తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం / భద్రాద్రి కొత్తగూడెం, ఎంపీ నామ అంటేనే అభివృద్ధి కి చిరునామా అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో కొత్తగూడెం నియోజవర్గం పరిధిలోని రుద్రంపూర్, గౌతంపూర్ ఆటో అడ్డాలో శనివారం ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. పార్టీ బాధ్యులు చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వాణిని పార్లమెంట్ లో బలంగా వినిపిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేసిన నామ నాగేశ్వరరావు ను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఒక వైపు ఎంపీ గా , మరో వైపు నామ ముత్తయ్య ట్రస్ట్ నుంచి భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తున్నారని అన్నారు. నామ నాగేశ్వరరావు ను మళ్లీ గెలిపించుకోవడం ద్వారామరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షులు ఎండీ ఉమర్ , పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు , పార్టీ నాయకులు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు గుగులోత్ కృష్ణ , నాయకులు రవీందర్, గూడెల్లి యాకయ్య, మామిడి రాజేశ్వరరావు, బుచ్చయ్య, పాటి సుధాకర్, ఆటో యూనియన్ అధ్యక్షులు రవిగౌడ్, పిట్టల రవి, గౌస్, మైలా మురళి, బైరబోయిన రాజు, ఫయ్యాజ్, రంజిత్, మాచర్ల ప్రదీప్, రాకేష్, చొప్పరి సతీష్, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 20 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సాయి నగర్ ఎమ్మెల్యే కార్యాలయం నందు జిల్లాసాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య రాజన్నసిరిసిల్ల జిల్లా కళాకారుల నూతన 2024 సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ముందుగా కళాకారులు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు అందరూ కలిసి ఘనంగా సన్మానించి వినతి పత్రమును అందజేయడమైనది అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కళ అన్నది మన సంస్కృతికి మూలాధారము అయిన కళా కారులకు అన్ని విధాలుగా సహా కారం చేస్తాముఅని అన్నారు ఈ కార్యక్రమం లో కళా సంస్థల వ్యవస్థాపకులు అధ్యక్షులు కళా తపస్వి ఎల్ల. పోశెట్టి అధ్యక్షులు బొడ్డు రాములు అధ్యక్షులు సావన పెల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య మరియు మానువాడ లక్ష్మి నారాయణ గుమ్మడి రాజేశం సోమినేని బాలు వెంపటి సంతోష్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న ఎం ఎల్ ఎ ఆది శ్రీనివాస్ కు సంస్థ ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయం ఏర్పాటు చేయాలని గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ని మోడల్ బస్ స్టేషన్ గా పునర్ నిర్మించండి..

## బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రామగుండం ఎమ్మెల్యే విజ్ఞప్తి

**జ్యోతి నగర్ జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం లో మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయం ఏర్పాటు చేయాలని గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ మోడల్ బస్టాండ్ గా తీర్చిదిద్దాలని బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్కు రామగుండం ఎమ్మెల్యే కు మక్కాన్సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాదులో శనివారం వినతిపత్రం సమర్పించారు.

గత 30 సంవత్సరాల క్రింద నిర్మించిన ప్రజా రవాణా సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బస్టాండు శిథిలావస్థకు చేరుకున్నదని వివరించారు.అలాగే గత 30 సంవత్సరాల కింద ఉన్న జనాభా ప్రతిపాదికన నిర్మించినటువంటి ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం అధిక మొత్తంలో ప్రయాణికుల రవాణా ఆర్టీసీ ద్వారా జరుగుతున్నదని పేర్కొన్నారు. అలాగే ఉత్తర తెలంగాణలోనే గోదావరిఖని ఆర్టీసీ బస్టాండు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అధిక ఆదాయాన్ని కలిగి యున్నదని నేటి జనాభా ప్రతిపాధికకనుగుణంగా గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ని మాడల్ బస్టాండ్ గా పునర్ నిర్మించాలని కోరారు. తద్వారా పారిశ్రామిక ప్రాంతానికి మెరుగైన సౌకర్యం వసతులు కల్పించబడతావని, అలాగే బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి వ్యాపార కార్యకలాపాలు జరిపినట్లైతే తద్వారా వచ్చే ఆదాయం టిఎస్ఆర్టిసి కి ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. అలాగే బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజల విద్యార్థుల సౌకర్యార్థం మెరుగైన విద్య సదుపాయం అందించాలంటే రామగుండం మండలంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో లిమహాత్మా జ్యోతిరావ్ బాపూలేలి విద్యాలయాన్ని 35 కోట్లతో ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని తద్వారా విద్యారంగం అభివృద్ధి చెందుతున్నదని భావితరాలు మేధావులు అవుతారని రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు గౌరవ పొన్నం ప్రభాకర్ గౌడ్‌లి ని మర్యాదపూర్వకంగా కలిసి రాతపూర్వక పత్రము అందజేసార్రు.. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆయా విభాగాల అధ్యక్షులు ప్రధాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం...



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 20/అక్షరం న్యూస్:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కేసముద్రం ప్రీమియర్ లీగ్ సిక్స్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఆవరణలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ లోని విజేతలకు మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావుల చేతులమీదుగా శనివారం నాడు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా బండారు వెంకన్న చేతుల మీదుగా మొదటి బహుమతి గెలుపొందిన నర్సంపేట జట్టుకి ట్రోఫీతో పాటు 30 వేల రూపాయల నగదును అందజేశారు.అదేవిధంగా అల్లం నాగేశ్వరరావు చేతుల మీదుగా రెండవ బహుమతి గెలుపొందిన కేసముద్రం పట్టణ జట్టుకు ట్రోఫీతో పాటు 20 వేల రూపాయల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో పిసీసీ సభ్యులు దస్రునాయక్,యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్,పట్టణ అధ్యక్షులు రావుల మురళీ,వోలం రమేష్,తరాల సుధాకర్,బొడా విక్కి,సంజీవ రెడ్డి,నూకల వెంకన్న,చందు,తోట అఖిల్,బానోత్ అరుణ్,కొదండ పాని,హరికృష్ణ,యశ్వంత్,అభి,వర్మ,రంగా,ఉమేష్,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు...

# డిజిటల్ విద్య ద్వారా బోధన తో పరిజ్ఞానం

## -సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్**



డిజిటల్ విద్య ద్వారా బోధన తో పరిజ్ఞానం పెరుగుతుందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.రామగిరి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో లెర్నింగ్ ఇంటరాక్టివ్ ప్యానల్(డిజిటల్ పెద్ద టీవీ) ను శనివారం ఆమె ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందం అధ్యక్షతన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం జరగగా, ముఖ్య అతిథిగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు హాజరయ్యారు. పాఠశాల ప్రగతి, విద్యార్థుల అభ్యసనపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడం జరిగింది. బాల్య వివాహాల నిషేధంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సృజనాత్మక కృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఇంటరాక్టివ్ లెర్నింగ్ ప్యానెల్ మంజూర్ అయ్యిందని సర్పంచ్ తెలిపారు. నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎలక్షన్ కు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేయుటకు కావలసిన రూ.5వేల నగదును అందించుటకు ముందుకు వచ్చిన శ్రీ విశ్వేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రతి గదిలో గోడ గడియారంను బిగిస్తామని సర్పంచ్ పల్లె ప్రతీమ పీవీరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఎం.ఎస్ వైస్ చైర్మన్ కొమలత, ఎస్ఎండీసీ మెంబర్ పీవీరావు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలిక సాధికారత మిషన్ ఫాలో అప్ శిక్షణలో ఉన్న బాలికలతో ఈడి ఇంట్రాక్షన్




**జ్యోతి నగర్ జనవరి20: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండంలో బాలిక సాధికారత మిషన్ లో శిక్షణ తీసుకున్న 54 మంది బాలికల ఫాలోఅప్ వర్క్ షాప్ లో శనివారం రామగుండం ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు పాల్గొన్నారు. గత నాలుగు రోజుల క్రితం ఈ ఫాలో వర్క్ షాప్ ప్రారంభమైంది. ఈ నాలుగు రోజుల పాటు వర్క్ షాప్ లో విద్యార్థులు నేర్చుకున్న అనేక అంశాలను ప్రదర్శించారు. బాలికలను పలు ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ బాలికల భవిష్యత్తుకు ఈ మిషన్ ఎంతో దోహదపడుతున్నదని అన్నారు. ఎన్నో నైపుణ్యాలు నేర్చుకునే ఈ మిషన్ వల్ల భవిష్యత్తులో ముందుకు పోయే అవకాశం ఎంతో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిఎం అనిల్ కుమార్ ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ శిక్షణ సిబ్బంది సి ఎస్ ఆర్ అధికారులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఇంచార్జి గా జీడికంటి

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 20 :**



మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీడికంటీ రాజ్ కుమార్ ను రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఇన్చార్జిగా నియమిస్తూ శనివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిరా చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇంచార్జి బాధ్యతను అప్పగించినందుకు సింగపురం ఇందిరా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు.తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కోల్ల రవి గౌడ్,గుగులోత్ కొంరెల్లి కి కృతజ్ఞతలు తెలిపారు

# చెక్కపల్లి లో నూతన గోదాంను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...!

**వేములవాడ //ఆర్ సి //జనవరి - 20 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో శనివారం రోజున పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గోదాం ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించిన జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం యాదవ్, జడ్పీటిసి ఏష వాని తిరుపతి, పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి,అడ్డిక జైపాల్ రెడ్డి, సోయినేని కర్ణాకర్, ఎంపీటీసీ లు, నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ కన్వీనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా కబడ్డీ కోచ్ రవికుమార్

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /జనవరి 20 అక్షరం న్యూస్/**

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, మాజీ ఎంపీపీ తక్కళ్ళపెళ్ళి రవీందర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్వ,వ రంగల్ జిల్లా డ్రాప్ రోబాల్ అసోసియేషన్ సెక్రెటరీ, నర్సంపేట స్టేడియం (వరంగల్ జిల్లా) కబడ్డీ కోచ్ యాట రవికుమార్,

నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ తక్కళ్ళపెళ్ళి రవీందర్ ని ఈరోజు వారి స్వగృహ%శీ% నందు మర్యాద పూర్వకంగా కలిసినారు

లిఅశోక్ నగర్ గ్రామం నర్సంపేట నియోజకవర్గ%శీ%లి నుండి లివరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ %ం% వరంగల్ జిల్లా డ్రాప్ రోబాల్ అసోసియేషన్ సెక్రెటరీ గా, నర్సంపేట స్టేడియం (వరంగల్ జిల్లా) కబడ్డీ కోచ్లి గా వ్యవహరిస్తున్న నాకు, నా యొక్క అసోసియేషన్ బాధ్యులకు, వరంగల్ జిల్లా,నర్సంపేట డివిజన్ క్రీడాకారుల అభివృద్ధికి, నర్సంపేట స్టేడియం అభివృద్ధికి లినర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతోలి సహాయ సహాకారాలు అందించి క్రీడారంగంలో వరంగల్ జిల్లా నర్సంపేట పేరు ప్రఖ్యాతలు పెరిగే విధంగా కృషి చేస్తూ అశోక్ నగర్ గ్రామం నుండి రాష్ట్ర, జిల్లా క్రీడా అసోసియేషన్ లకు బాధ్యత వహిస్తున్న మాకు అశోక్ నగర్ ముద్దబిడ్డగా మీరు తోడుగా ఉండాలని కోరడం జరిగింది..ఈ సందర్భంగా లినర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ తక్కళ్ళపెళ్ళి రవీందర్ రావు మాట్లాడుతూ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతోలి లినర్సంపేట నియోజకవర్గ%శీ% నుండి రాష్ట్ర, జిల్లా క్రీడా సంఘాలకు బాధ్యత వహిస్తున్న క్రీడా సంఘాలకు,బాధ్యులకు, క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తామని ముఖ్యంగా నర్సంపేట స్టేడియం లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి



స్టేడియంలోని క్రీడాకారుల అభివృద్ధికి తోడ్పాడుతామని క్రీడా క్యా%శీ%ప్ లు నిర్వహించదానికి సహాయ సహకారాలులి అందిస్తామని, లిప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయామ విద్యా ఉపాధ్యాయులకు అ%శీ%డగాలి ఉంటామని తెలిపారు..

ఈ యొక్క కార్యక్రమములో లివరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి, అథ్లెటిక్ కోచ్ ఉరుసుల శేఖర్ అశోక్ నగర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు దుర్గ%శీ% సతీష్లి పాల్గొన్నారు..

## నాగర్ కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తాం.

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.

**నాగర్ కర్నూల్ జనవరి 20 (అక్షరం న్యూస్)**

వెనకబడిన నాగర్ కర్నూల్ జిల్లా లో విద్యా, వైద్యం తో పాటు, రాష్ట్ర ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి అంశాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా ఐ .డి ఓ సి. ప్రజావాణి హాల్లో ఆయా ప్రభుత్వ శాఖల పని తీరు, సమస్యల పై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన జిల్లా కాబట్టి ఇక్కడ విద్యా, వైద్య రంగాలతో పాటు ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి రంగాల పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమీక్ష సందర్భంగా ఆయా శాఖల పరంగా జిల్లాలో ఉన్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యల పై చెప్పాల్సిందిగా అధికారులకు సూచించారు.

మొదటగా ప్రజాపాలన అభయహస్తం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభయహస్తం పథకంలో 20 మండలాల్లోని 461 గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల వార్డుల నుంచి 3,41,258 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అన్ని దరఖస్తులను సజావుగా ఆన్లైన్ చేసే ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం ఇరిగేషన్ పై సమీక్షించారు.ఇరిగేషన్ శాఖ అధికారి వివరిస్తూ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4.51 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాల్సి ఉండగా నిధుల కొరత, భూసేకరణ సమస్యల కారణంగా కేవలం 2.38 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందిస్తున్నట్లు మంత్రి దృష్టి కి తెచ్చారు. పూర్తిస్థాయిలో సాగు నీరు అందించకపోవడానికి గల కారణాలను ప్రశ్నించారు.

పూర్తిస్థాయిలో సాగు నీరు ఇవ్వడానికి మరో 387 కోట్ల నిధులు అవసరం ఉందని, అందులో 350 కోట్లు భూసేకరణను చెల్లించాల్సి ఉందన్నారు. తక్షణం 38 కోట్ల నిధులు విడుదల చేస్తే పనులు నడుస్తాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి తక్షణం 38 కోట్ల నిధులు మంజూరు రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న అసైన్డ్ ల్యాండ్, దేవాదాయ శాఖ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి వివరాలు ఇవ్వాల్సిందిగా అదనపు కలెక్టర్ రెవెన్యూ ను సూచించారు. అసైన్డ్ భూములు, ఎండోమెంట్, వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని, వాటికి సంబంధించిన పూర్తి వివరాలు రెవెన్యూ శాఖ వద్ద ఉండాలని అదేశించారు. దీనికొరకు ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి గత 10 సంవత్సరాల్లో రిజిస్ట్రేషన్ అయిన అసైన్డ్ భూమి వివరాలు రాబట్టి నిబంధనలకు విరుద్ధంగా రిజిష్టర్ చేసిన వారికి నోటీసు లు జారీ చేయాలని సూచించారు. అక్రమ లేఔట్లు వాటిలో అక్రమంగా ఇళ్లు కట్టుకున్న వారు, అనుమతి ఇచ్చినవారు అందరూ బాధ్యులు అవుతారని తెలిపారు. నీరు పేద ప్రజల గృహ నిర్మాణాలకు గాను ప్రతి గ్రామంలో భూమి కేటాయించాలని చెప్పారు.విద్యా శాఖ పై చర్చిస్తూ జిల్లాలో ఎన్ని పాఠశాలలు మూత పడ్డాయి, వాటి పునరుద్ధరణకు ఏమైనా చర్యలు తీసుకున్నారా, మౌలిక సదుపాయాలు ఏమున్నాయి, సమస్యలు ఏమున్నాయి అని విద్యా శాఖ అధికారిని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందని ప్రశ్నించారు. డిఈఓ గోవిందరాజులు వివరిస్తూ జిల్లాలో 3730 మంది ఉపాధ్యాయులకు గాను 530 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ ఉన్నాయని చెప్పారు. 59




పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడ్డాయని మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి విద్యా వ్యాప్తి కోసం తండా లలో సైతం పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని నాణ్యమైన విద్యను బోధించకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోతున్నారు అని అన్నారు. విద్యా శాఖ ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యంగా గిరిజనులు, చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎలాంటి మౌలిక సదుపాయాలు కావాలో చెప్పాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ట్రామా కేర్ సెంటర్ ఒకటి నాగర్ కర్నూల్ లో ఉందని కానీ సిబ్బంది, సరైన నిధులు లేక ఉపయోగం లో లేదన్నారు. అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీ కృష్ణ స్పందిస్తూ గిరిజనులు ఎక్కువగా ఉండే అచ్చంపేట, తరచుగా రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుచున్నందున అచ్చంపేట ప్రాంతం లో ఒక ట్రామా యూనిట్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఏరియా ఆసుపత్రికి తగిన సిబ్బంది, నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి తో మాట్లాడి తగిన సిబ్బంది, నిధుల మంజూరు కు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎక్సైజ్ శాఖ పై చర్చించారు. జిల్లాలో బెల్ట్ షాపులను గురించి పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారిని ఆదేశించారు. బెల్ట్ షాపుల వల్ల చాలా మంది తాగుడుకు బానిసలు కావడమే కాకుండా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నరన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు విద్యార్థులకు సరఫరా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ను సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కూచకూళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచకూళ్ల రాజేష్ రెడ్డి, కసి రెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శాంత కుమారి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె సీతారామ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపనతో రామాయణ మహాయాగం

**- మంచిర్యాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా శోభయాత్ర**

**-ఎమ్మెల్యే కే.ప్రేమ్ సాగర్ రావు-సురేఖ దంపతులు పూజలు**



**మంచిర్యాలబ్యూరో,జనవరి20,(అక్షరం న్యూస్):**

అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో శనివారం శ్రీ సుదర్శన నారసింహ సహిత విశ్వశాంతి శ్రీ రామాయణ మహాయాగం మంచిర్యాల సిటీలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.ఆ యాగం ఆరంభం సందర్భంగా పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయం నుంచి ఆ రోజు శోభాయాత్ర నిర్వహించారు.ఆ నేపథ్యంలోనే ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి సురేఖ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కలశంను యాగశాలకు తీసుకువచ్చారు.ఆ విశ్వనాథ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర వాటర్ ట్యాంక్,మార్కెట్ రోడ్ మీదుగా యాగ స్థలం జడ్పి బాయ్స్ హైస్కూలు



క్రీడా స్థలం వరకు కొనసాగింది.ఆ శోభాయాత్ర ప్రోగ్రాం లో మహిళల కోలాటం ఆకట్టుకుంది. దాంతో వేద పండితుడు నరసింహ శాస్త్రి నేతృత్వంలో పండితులు యాగక్రతువు ప్రారంభించారు.కాగా తొలి రోజు విశ్వక్సేన మహాగణపతి పూజ, పుణ్యాహవచనం యాగంను చేపట్టారు.ఆ తరుణంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సురేఖ దంపతులతో వేదపండితులు యాగం చేయించారు.ఆ సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో యాగశాలను దర్శించి ప్రదక్షిణలు చేశారు.అటుపిమ్మట సీతారాములు,లక్ష్మణుడు,ఆంజనేయ స్వామిలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.అదేరోజు సాయంత్రం శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం,లలిత పారాయణం,భజన నిర్వహించారు.విశ్వశాంతి,మంచిర్యాల నియోజకవర్గంలో రామరాజ్య పాలన జరగాలనే సంకల్పంతో యాగం తలపెట్టినట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ పురస్కరించుకొని ఆ యాగం నిర్వహించడం పట్ల ఆనందంగా ఉందని తెలిపారు.

# విద్యను మించిన సంపద లేదు

### ఎమ్మెల్సీ సురభి వాణి దేవి

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 20 (అక్షరం న్యూస్):

విద్యను మించిన సంపద ప్రపంచంలో మరొక్కటిలేదని స్వామి రామానంద తీర్థ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, ఎమ్మెల్సీ వాణిదేవి స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ జూనియర్ కాలేజ్ 35 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా సేవలందించారని గుర్తు చేశారు. తన తండ్రి బాటలోనే తాను నడుస్తున్నానని స్పష్టం చేశారు. స్వామి రామానంద తీర్థ, సాధువు కాదని, స్వతంత్ర సమరయోధుడని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అత్యున్నత స్థానానికి వెళ్లి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి నిర్దిష్ట లక్ష్యాలను సాధించే విధంగా, బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ కళాశాల ప్రశాంత వాతావరణంలో ఉందని, పీవీ నరసింహారావు కూతురు సురభి వాణి దేవి నిర్వహిస్తున్న కళాశాలలో విద్యను అభ్యసించడం అదృష్టంగా భావించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. అమ్మాయిలు విద్యావంతులు అయితే మెరుగైన సమాజం ఏర్పడుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మొగిలి, ఏసీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ తిరుమల ఋషి, చార్టెడ్ అకౌంటెంట్ హుస్సేన్ భాష, డాక్టర్ తిరుపతి, పిడిశెట్టి రాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ రెండు గ్రామాల ఇన్చార్జి రాజు



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జనవరి 20: మండలంలోని కుర్చపల్లి, అయ్యవారిగూడెం రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీగా కుర్చపల్లి గ్రామానికి చెందిన బాయికానీ రాజును నియమిస్తూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జీసింగపురం ఇందిర శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాయికానీ రాజు మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులు లింగాల జగదీష్ చంద్రరెడ్డి, రవిందర్ రెడ్డి, కోళ్ల రవి. తోటకూరి రమేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

## బాల్య వివాహాలను నిర్మూలించాలి




**ఓదెల/ పెద్దపల్లి జనవరి 20(అక్షరం న్యూస్)**

శనివారం ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు పద్మ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కూనారపు రేణుకా దేవి మరియు మండల ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బాలికలచదువు భవితకు వెలుగు అని బాల్యవివాహాలు నిర్మూలించాలని బాలికల బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు అనంతరం హెచ్ఎం పద్మ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని,బాలికలు 18 సంవత్సరాలు దాటేవరకు మరియు బాలురు 21 సంవత్సరాలు దాటేవరకు వివాహం చేసుకోరాదని, శారీరకంగా మానసికంగా ఎదిగిన తర్వాతనే వివాహం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ 100% పాఠశాలకు హాజరుకావాలని, పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివేల తల్లిదండ్రులు కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

### - డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్**



నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలతో లక్ష్యాన్ని సాధించి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారము ఆయన రామగుండం-3 ఏరియా ఓసిపి -1, 2 లాలోని ఉపరితల గనులను సందర్శించి నడుస్తున్న పనులను పరిశీలించారు..వారికి ఆర్జీ-3 జీ. ఎం ఎన్. సుధాకర రావు ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తీసుకుంటున్న చర్యలను, చేపడుతున్న ప్రణాళికల గురించి వివరించారు.. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అలాగే మట్టి వెలికితీత(ఓ బి) ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, తగిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారుకార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధాకృష్ణ, కె. రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్ శ్రీనివాస్, ఎం. నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కె.వి. రామారావు లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు..

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 20 (అక్షరం న్యూస్):**

జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందడానికి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష జరిగింది. పరీక్ష సమయానికి ముందుగానే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాలూకా పరిధిలోని సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల నుండి పరీక్ష కేంద్రంలో 111 మంది విద్యార్థులకు గాను 62 మంది బాల బాలికలు పరీక్షకు హాజరు కాగా 49 మంది బాల బాలికలు పరీక్షకు గైర్హాజరయ్యారు. ఈ మేరకు పరీక్ష కేంద్రాన్ని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు.

## నీటితొట్టిలో పడి బాలుడు మృతి

**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జనవరి 20(అక్షరం న్యూస్)**



మండలం లోని వెలుబెల్లి గ్రామంలో చోటు చేసుకుంది నీటితొట్టిలో పడి కొంపల్లి అక్షిత్ బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన యాకయ్య అనిత దంపతుల కుమారుడు అక్షిత్ తమ తల్లి ఇంటిముందు బట్టలు ఉతుకు తుండగా అడుకుంటూ వెళ్లి నీటి తొట్టి లో పడిపోయాడు పనిలో నిమగ్నమైన తల్లి కొద్ది సేపటి తరువాత అక్షిత్ కనిపించక పోవటంతో కంగారుగా వెతుకుతూ నీటి తొట్టి లో చూడగా జీవత్సవంగా ఉన్న తన కుమారుడిన్ని కన్నీరు మున్నీరు అవుతూ హుటాహుటిన నర్సంపేట ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్ తెలిపారు అడుకుంటూ కండ్ల ముందు ఉన్న కుమారుడు క్షణాల్లో కానరాని లోకాలకు వెళ్లిపోయాడు అంటూ రోదన పలువురికి కంటతడి పెట్టించాయి దీంతో వెలుబెల్లి లో విషాదం ఛాయలు అలుముకున్నాయి

# జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు కొరకు నమోదు చేసుకోవాలి

- ఆరుబయట వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టాలి...
- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల..



భద్రాద్రిజిల్లా /కొత్తగూడెం /జనవరి 20/అక్షరం న్యూస్ పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రతి రోజు జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం పాత పాల్వంచ జడ్పి హైస్కూల్, మండల ప్రాధమిక పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 21వ తేదీ ఆదివారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు ప్రత్యేక కేంద్రాలు జరుగుతాయని ఓటర్లు ఇట్టి ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు కొరకు నమోదు కావాలని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతుస్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఓటరు నమోదుకు, మార్పులు, చేర్పులకు అలాగే తొలగింపులకు అవసరమైన 6,7,8 ఫారాలను అందచేయాలని సూచించారు. శనివారం 1095 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫారం 6కు 519, ఫారం 7కు 155, ఫారం 8కు 223 మొత్తం 897 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె చెప్పారు. వచ్చిన ప్రతి ధరఖాస్తును జాగ్రత్తగా బద్రపరచాలని చెప్పారు. అనంతరం పాల్వంచ మున్సిపాల్టీ పరిధిలోని అయ్యప్పనగర్, శ్రీనివాస కాలనీలలో పారిశుద్య కార్యక్రమాలను పరిశీలించారు. మురుగుకాల్వలలో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని చెప్పారు. వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల నీటి నిల్వలు ఏర్పడి దోమలు వ్యాప్తి జరుగుతుందని చెప్పారు. ప్రతి రోజు పారిశుధ్య కార్యక్రమాలను శానిటరీ ఇన్స్పెక్టర్లు పరిశీలన చేయాలని, పరిశీలన నివేదికలు అందచేయాలని చెప్పారు. మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి నిరోధానికి గంబూషియా చేపలు, ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. ఆరుబయట వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియ జరగాలని ప్రజలు ఇండ్ల నుండి వెలువడే వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి అందచేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. స్వచ్ఛ వాహనాలు అన్ని వార్డులకు వెళ్తున్నాయా లేదా పరిశీలించాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అపరిశుభ్రత కన్పిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ సిబ్బందిని హెచ్చరించారు. ఆయా కాలనీల ప్రజలను పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రధారి రహదారిలోకి వచ్చే విధంగా టెంట్వేసి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వాహనదారులకు, ఇటు ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, తద్వారా ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉన్న దని తక్షణం తొలగింపచేశారు.

ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం ఆర్డీఓ శిరీష, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, తహసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి...

- నియోజకవర్గ ప్రజలకు సాగు తాగునీరు అందించాలి..
- ఇరిగేషన్ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి...
- పాలకుర్తి, అంతర్గ%శీ% రెండు మండలంలోనిగ్రామాలకు తాగునీరు అందించాలి
- అమృత్ 2.%శీ% కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని
- పంచాయతీ రాజ్ తర్పున 40 కోట్లు నిధులను కేటాయించాలని
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్

జ్యోతి నగర్ జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఇరిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్టుపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ... ఇరిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు, తాగు నీరును అందించాలని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే పాలకుర్తి మండలంలోని మరికొన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో నీరు అందుతుందని పేర్కొన్నారు. అలాగే కార్పొరేషన్ కు నిధులు మంజూరు అయితే డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం వైఫల్యంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో వేనుకబడిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు నూతన పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇతర కంపెనీల ప్రతినిధులతో సమావేశాలను ఏర్పాటు చేసి ఇది ఒక కల్పనకు నిధులను కేటాయిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ తెలిపారు. అలాగే పాలకుర్తి అంతర్గం లోని ప్రభుత్వ భవనాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. దీంతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి పాలకుర్తి, అంతర్గంలోని రెండు మండలాలలో ఉన్న గ్రామాలు రామారావు పల్లి, జయ్యారం, పుట్నూర్, గుడిపల్లి, సాగు తాగు నీరు అందించాలన్నారు. అలాగే %ణవీఖీ% ఫండ్ 200 కోట్లు, స్పెషల్ ఫండ్ 100 కోట్లు మొత్తం రామగుండం కార్పొరేషన్ కు 300 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీంతో పాటు అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్నారు. అలాగే పంచాయతీరాజ్ తరఫున 40 కోట్ల నిధులను కేటాయించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.

## బాలల సంరక్షణతో పాటు వారి ఆరోగ్యం పట్ల

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏడుగురు బాల కార్మికులను రక్షించి బాల సదన్ కు తరలింపు...
- అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు...



భద్రాద్రి జిల్లా కొత్తగూడెం జనవరి 20 అక్షరం న్యూస్ బాలల సంరక్షణతో పాటు వారి ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం, తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు తెలిపారు. శనివారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా సమీక్ష సమావేశం జరిగింది. చైల్డ్ కేర్ ప్లాన్ కింద ప్రతి మూడు నెలలకు ఒకసారి పిల్లల ఆరోగ్యం, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల బాలికలకు స్కిల్ డెవలప్మెంట్ పరంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఏడుగురు బాల కార్మికులను రక్షించి బాల సదన్ కు తరలించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటివరకు ఇటలీకి ఇద్దరు, అమెరికాకి ఇద్దరు, ఇతర దేశాలకు 17 మంది పిల్లల్నిజిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలోపిల్లల, దత్తత తీసుకునే తల్లిదండ్రులఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు తనిఖీ చేసి సంతృప్తి చెందిన పిదప, చట్ట ప్రకారం అన్ని విధివిధానాలు పూర్తి చేసి మొత్తం 19 మంది పిల్లల్ని వారి బంగారు భవిష్యత్తుపై ఉత్తమ కుటుంబాల తల్లిదండ్రులకు దత్తత ఇచ్చినట్లు సంక్షేమ అధికారిని విజేత తెలిపారు. బాల్యవివాహాల్ని అరికట్టడంలో భాగంగా 2017 వ సంవత్సరంలో 18, 2018లో 18, 2019లో-29, 2020లో -25, 2021 లో -17, 2022లో -50, 2023లో -50, 2004లో నేటి వరకు -1 బాల్యవివాహాల్ని ఆపినట్లుఆమె తెలిపారు. మిషన్ వాత్సల్య స్కీం అనుసరించి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా 714 మంది కి నెలకు 4000 చొప్పున ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో పర్యటించి బాలికల పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి విజయ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారిని ఇందిర, మైనారిటీ వెల్ఫేర్ అధికారి సంజీవ రావు, డిసిపిఓ ఎం. హరి కుమారి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవి, డబ్ల్యూ సి మెంబర్స్ సుమిత్ర, అంబేద్కర్, సాధిక్ పాషా, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న స్కూల్ మేనేజ్ కమిటీ ఎలక్షన్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 20/ అక్షరం న్యూస్ :మణికొండ మున్సిపాలిటీలో ఈరోజు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా స్కూల్ మేనేజ్ కమిటీ ఎలక్షన్ ఈ నెల 29 వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. అన్ని మణికొండ బీ ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తప్పకుండా హాజరై ఎస్ ఎంసీని ఎన్నుకోవాలని సూచించారు.



# అంధ నిరుద్యోగుల సంఘం లూయి బ్రేయిల్ జయంతి ఉత్సవాలు



హన్మకొండ జిల్లా /పబ్లిక్ గార్డెన్ /అక్షరం న్యూస్ :అంధ నిరుద్యోగుల సంఘం ల్యుయి బ్రెయిలీ జయంతి ఉత్సవాలు హనుమకొండ లోని గ్రంథాలయ సెమినార్ హాల్ లో నిర్వహించారు ముఖ్య అతిథిగా ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి , వరంగల్ డి. డబ్ల్యు.ఒ శారద వేడుకలో పాల్గొని అంధ పిల్లలకు ఆత్మీయ స్పర్శ ను అందించారు, డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి ప్రారంభించారు, అనంతరం బ్రెయిలీ క్యాలెండర్ ఆవిష్కరించారు ,అనంతర డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అంధులు చూపులేక పోయినా మనో నేత్రము లతో చూడగలరని, అత్యంత ప్రతిభ వీరికి ఉంటుందని దానిని ప్రోత్సా హించి మేమున్నాం అన్న దైర్యం అందించాలని అన్నారు, అంధులతో చాలా సేపు సమయం గడిపి వారి సాదక బాదకాలు అడిగి తెలుసు కుని అమ్మలా ఆత్మీయ స్పర్శ అందించారు, అంధుల సేవ విశ్వమానవ సేవ అన్నారు, అంధులు అందివచ్చిన అవకాశాలు వినియోగించుకుని అభివృద్ధి లోకి రావాలని, ఎందరో అంధులు ఐఏఎస్ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు వారిని స్ఫూర్తి గా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. డి. డబ్యు.ఒ శారద మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి వసతులు,స్కీమ్ లు వీరికి అందుబాటులో ఉంచుతామన్నారు, డాక్టర్ అనితా రెడ్డి, శారద, లక్ష్మీకాంత రెడ్డి, డాక్టర్ వెంకట రాంరెడ్డి, ,నళ్లెల రాజయ్య, సంఘం బాద్యులు మహేందర్, వీరన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుకు స్పెషల్ డ్రైవ్ ప్రారంభం...



జ్యోతి నగర్ జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ జె అరుణశ్రీ ఆదేశాల మేరకు ఈనెల తేదీ 20, 21 రెండు రోజులపాటు ప్రత్యేక ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రామగుండం బిఎల్ఓ సూపర్వైజర్ మర్రి శంకర్ స్వామి తెలిపారు. ఈ మేరకు శనివారం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ లోని రావుస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమానికి బిఎల్ఓ మర్రి శంకర్ స్వామి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో బూత్ లెవెల్ అధికారి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి కొత్తగా ఓటర్ నమోదు, ఓటర్ కార్డులో మార్పులు చేర్పుల పై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రజలందరూ ఈ అవకాశాల్ని సద్వినిగం చేసుకోవాలని తెలిపారు. ఆర్పీలు పద్మావతి, ధనలక్ష్మి, మెహరాజ్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## బుద్వేల్‌లో సమస్యల పరిష్కారానికి చొరవ : పెండ్యాల సాయిమాలిక్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 20/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్లోని బుద్వేల్‌లో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయిమాలిక్ అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను పెండ్యాల సాయి మాలిక్ కలిసి బుద్వేల్ లోని బన్సీలాల్ నగర్, చాకలి బస్తీ, బుద్వేల్ పాత గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సాయిమాలిక్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను ఎప్పటికప్పుడు కలువడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే సైతం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. కలిసిన వారిలో సాయి మల్లిక్, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై భవన నిర్మాణాల వ్యర్థాలు వేస్తే సహించేది లేదు : డీసీ రవికుమార్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 20/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై, రోడ్డుకుఇరువైపులా వేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాను విధిస్తామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ స్పష్టం చేశారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ వెంకన్న ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రైవేటే ఓనర్స్, డ్రైవర్లతో పాటు ఆర్‌టిఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు, ఇంజనీర్స్, కాంట్రాక్టర్స్ ప్రతినిధి సోమ శ్రీనివాస్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు రఘు తదితరులు హజరయ్యారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ప్రైవేట్ లారీ ఓనర్స్, డ్రైవర్ల భవన నిర్మాణ వ్యర్థాపదార్థాల నిర్దేశించిన స్థలాల్లోనే వేయాలన్నారు. ఆరాంఘర్ చౌరస్తా, మెహిదీపట్నం పిల్లర్ నెంబర్ 55, పీపుల్స్ ప్లాజా, కోఠి ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థపదార్థాల ప్రదేశాల్లోనే వేయాలన్నారు. మరే ఇతర ప్రాంతాల్లో వేసిన వారిపై జరిమానా వేస్తామన్నారు. మొదటి దఫా రూ.25 వేలు, రెండవ దఫా రూ.50 వేలు, మూడవ సారి రూ.లక్ష జరిమానాతో పాటు వాహనాన్ని జప్తు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయానికి అందరూ సహకరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తేచర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

# హైకోర్టుకు వర్సిటీ భూములను కేటాయించవద్దు

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్
- అవసరమైతే కేబీఆర్, ఇందిరా, బయోడైవర్సిటీ పార్కుల్లో హైకోర్టు నిర్మించాలని డిమాండ్
- ముఖ్యమంత్రి మంత్రివర్గంతో వర్సిటీలో పర్యటించాలి
- జీవో నెం.55 ను రద్దు చేయాలి
- అంగుళం భూమిని కూడా పోనివ్వద్దని విద్యార్థులకు పిలుపు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 20/ అక్షరం న్యూస్ : వ్యవసాయ, ఉద్యానవన వర్సిటీలకు చెందిన 100 ఎకరాల భూమిని కొత్త హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ ఇచ్చిన జీవో నం.55ను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ఎదుట 12 రోజులుగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రపంచానికి అన్నం పెట్టే రైతాంగానికి నూతన వంగడాలను సృష్టించి, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వ్యవసాయ శాస్త్రవేత్తలను అందించిన వర్సిటీ భూముల్లో హైకోర్టు నిర్మాణం చేపడితే వర్సిటీ బయోడైవర్సిటీ దెబ్బతిని, అరుదైన పక్షులు, జంతువులు, వృక్ష జాతులు ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రభుత్వం వర్సిటీ భూములను బలవంతంగా గుంజుకోని, హైకోర్టు కేటాయించడమంటే వ్యవసాయరంగాన్ని తుంగలో తొక్కి, గ్రామీణ ప్రాంత యువతను విద్యకు దూరం చేయడానికి ప్రభుత్వం పన్నిన కుట్రగా విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా వర్సిటీలో మెడిసినల్ ప్లాంట్స్, విత్తనాలు లాంటి అనేక వంగడాలపై ఎన్నో రకాల పరిశోధనలు జరిగాయని గుర్తుచేశారు. విమానాశ్రయానికి, ఐటీ కంపెనీలకు దగ్గర ఉన్న వర్సిటీలో హైకోర్టు నిర్మాణం చేపడుతే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రివర్గంతో వర్సిటీలో పర్యటించి,విద్యార్థులతో చర్చలు జరితే తప్ప విద్యార్థుల సమస్యలు అర్థం కావన్నారు. హైకోర్టు నిర్మాణానికి బీఎస్పీ వ్యతిరేకం కాదన్న ఆయన అవసరమైతే వర్సిటీ భూముల్లో కాకుండా కేబిఆర్ పార్క్, ఇందిరా పార్క్, బయోడైవర్సిటీ పార్కుల్లో హైకోర్టు నిర్మాణం చేపట్టాలని సవాలు చేశారు. ఎవరైనా భూమి కబ్జా చేస్తే న్యాయస్థానానికి చెప్పుకుంటామన్న ఆయన హైకోర్టు కోసం అగ్రికల్చర్ వర్సిటీ భూమి తీసుకుంటుంటే ఇంకెవరికి చెప్పుకోవాలన్నారు. ప్రభుత్వం జీవో నెం.55 ను రద్దు చేసి, ఇతర ప్రభుత్వ భూముల్లో హైకోర్టును నిర్మించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి వర్సిటీ భూములను వెనక్కి ఇచ్చేయాలని, లేదంటే విద్యార్థులకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం భూముల కేటాయింపును నిరసిస్తూ ఆగ్రో బయోడైవర్సిటీలో విద్యార్థులతో కలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విజయ్ ఆర్య, జిల్లా నాయకులు ప్రవీణ్ , స్వప్న, మల్లగాళ్ల యాదగిరి, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ రాచమల్ల జయసింహ,అసెంబ్లీ అధ్యక్షుడు యాపచెట్టు యాదగిరి,కొమ్మూరి యాదయ్య గౌడ్, ఆదిరాల రవికుమార్, ఆదిరాల శ్రీనివాస్, ఆలేటి విక్రమ్ కుమార్,దాసరి ఉష పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, చేవెళ్ల అసెంబ్లీ నాయకులు రాజా మహేంద్ర వర్మ, చందు, జమ చంద్రం, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



భద్రాద్రి జిల్లా /కొత్త గూడెం /జనవరి 20/అక్షరం న్యూస్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆటల పోటీల్ని శుక్రవారం ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్టు భవన సముదాయం ప్రాంగణంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలు కి ఆటల పోటీల్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ , మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాం , ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు , ఫస్ట్ ఎడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. సుచరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ఉపాధ్యక్షులు దుంద్రా రమేష్ ,ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, సాంస్కృతిక ఆటల కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగేందర్, మహిళా ప్రతినిధి మనోరమ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అన్నపూర్ణ , సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది , న్యాయవాదుల గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలు మొదటిగా లెమన్ అండ్ స్పూన్ ఆటని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జండా ఊపి ప్రారంభించారు. తర్వాత మహిళలకి మ్యూజికల్ చైర్ ఆటని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. సుచరిత ఆటని ఆడి ప్రారంభించారు. తర్వాత క్యారమ్స్ డబుల్స్ ఆటని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, బారసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ప్రధాన కార్యదర్శి రావిలాలా రామారావు ప్రారంభించారు.

## ప్రతి గ్రామాల్లో సిసి కెమెరాలు అమర్చుకోవాలి



రాజన్న సిరిసిల్ల/గంభిరావుపెట/జనవరి 20 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండలం మల్లుపల్లిగ్రమంలో ఎల్లారెడ్డిపేట సిఐ, మీకోసం కార్యక్రమం నిర్వహించి సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించగ గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసుకొని,గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఎక్కువగా జనాలు గుమి గుడే ప్రదేశాల్లో సిఐ మరియు గ్రంభిరావుపేట ఎస్సై, ప్రారంభించారు వారు మాట్లాడుతు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## వాహన నెంబర్ ను ట్యాంపరింగ్ చేసి రోడ్లపై తిరుగుతున్న వ్యక్తులపై చీటింగ్ కేసులు నమోదు..



ఖమ్మం/ తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్)



ఉద్దేశపూర్వకంగా నంబర్ ప్లేట్ లో ఉన్న లెటర్స్ ను తొలగించి నగరంలో చక్కర్లు కొడుతున్న పలువురిపై చీటింగ్ కేసులను నమోదు చేసిన్నట్లు ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తనిఖీలో భాగంగా నెంబరు లేకుండా, ట్యాంపరింగ్ చేసిన, రిజిస్టర్ లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, ఖమ్మం ఆర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయిన్నట్లు తెలిపారు. మొత్తం తొమ్మిది ద్విచక్రవాహనాలు సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్ వేస్తున్నారని, ఇదే కాకుండా ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని తెలిపారు. దీంతో ట్రాఫిక్ చలానాలు జనరేట్ చేయడం పోలీసులకు తలనొప్పిగా మారిందని, ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని పెర్కొన్నారు. నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

## జీ.వి మాల్ వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు వృద్ధులకు చీరలు పంపిణీ..



ఖమ్మం/ వైరా జనవరి 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం జీ.వి మాల్ వారి ఆధ్వర్యంలో విశిష్ట ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవస్థాపకులు గుర్రం సీతా కుమారి శ్రీనివాసరావు దంపతులు, గుర్రం సుమతి తెలియజేశారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు గుర్రంవిశిష్ట జన్మదిన సందర్భంగా వైరాలోని నిరుపేద వృద్ధులకు 12500 రూపాయలు విలువచేసే చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధు మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ స్థాపించిన నాటినుండి వైరా మండలానికి ఎంతో అనుబంధం ఉందని వారి సహకారంతో వివిధ పాఠశాలలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు మౌలిక వసతులు రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని విశిష్ట ఫౌండేషన్ వారిని అభినంచారు.. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు ఆర్థికంగా ఎదిగినప్పటికిని మానవత దృక్పథంతో మానవతా విలువలను కాపాడుతూ నిరుపేదల మధ్య విశిష్ట పుట్టినరోజులు చేసుకోవటం సంతోష్ దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో

క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, గుర్రం సీతాకుమారి, గుర్రం సుమతి, చింతోజు నాగేశ్వరరావు,కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, రాయపూడి నారాయణ, మచ్చ రామారావు, గద్దె నీరజ, చెరుకూరి శ్రీనివాసరావు, శీలం పిచ్చిరెడ్డి, తాటికొండ రాము, వాడపల్లి జ్యోతి వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన టౌన్ సిఐని మర్యాదపూర్వకముగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ జనవరి 20 (అక్షరం న్యూస్): సిరిసిల్ల నూతన టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన రఘుపతిని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్చములు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

## మృతుడు లింగమూర్తి నేత్రాలు సజీవం



ఓదెల/ పెద్దపల్లి జనవరి 20

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన దేశినీ. లింగమూర్తి శనివారం మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ,డాక్టర్ శంకర్ కలిసి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు అందుకు మృతుడి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో ఎల్విపి కరీంనగర్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ ద్వారా నేత్రాలను సేకరించి , హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుట కు ముందుకు వచ్చిన భార్య విజయ. కుమారులు రాజు వేణు కు మరియు ప్రోత్సహించిన గ్రామ సర్పంచ్. మ్యాడగొని .కోరయ్య భాగ్యలక్ష్మి లకు సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్. బీ పృత్విరాజ్ ,వాసు, మెర్గు. సారంగం,డాక్టర్ వేణు, సంతోష్, కే.వెంకటేశ్వర్లు, భువనగిరి. రాజు.రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయలక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బెణిగోపాల్ త్రివేది అభినందనలు తెలిపారు.

## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించండి

- ఎలాంటి ఆటుపోట్లు లేకుండా తక్షణ చర్యలు తీసుకోండి
- ఆర్జి- 3 జి ఎం ఎన్ సుధాకరరావు
- గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్:

గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆర్జి- 3 జి ఎం ఎన్ సుధాకరరావు అన్నారు.. శనివారం ఆర్జి 3 జిఎం కార్యాలయంలో సంబంధిత అధికారులతో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ

జనవరి 26న నిర్వహించే 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణము నందు ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అర్జీ-3 జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు.ఎస్. వో .టు. జీ ఎం డి.బైద్య, ఏరియా ఇంజినీర్ పీ.ఎలీషా, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనుల్ల బద్దిన్, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, సివిల్ డీ జీ ఎం పద్మ రాజు, డీ జీ ఎం ఐ ఈ డీ కే.చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మినారాయణ లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి



- నియోజకవర్గ ప్రజలకు సాగు తాగునీరు అందించాలి.
- ఇరిగేషన్ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి...
- పాలకుర్తి,అంతర్గ%శీ% రెండు మండలంలోని గ్రామాలకు తాగునీరు అందించాలి.
- అమృత్ 2.%శీ% కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయండి.
- పంచాయతీ రాజ్ తర్పున 40 కోట్లు నిధులను కేటాయించండి.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 20/అక్షరం న్యూస్:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఇరిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్టుపై చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ ఇరిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు తాగు నీరును అందించాలని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే పాలకుర్తి మండలంలోని మరికొన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో నీరు అందుతుందని పేర్కొన్నారు. అలాగే కార్పొరేషన్ కు నిధులుమంజూరు అయితే డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం వైఫల్యంతో రామగుండం నియోజక వర్గం అభివృద్ధిలో వేనుకబడిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు నూతన పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర కంపెనీ ల ప్రతినిధులతో సమావేశాలను ఏర్పాటు చేసి ఇది ఒక కల్పనకు నిధులను కేటాయిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ తెలిపారు. అలాగే పాలకుర్తి అంతర్గం లోని ప్రభుత్వ భవనాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. దీంతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి పాలకుర్తి,అంతర్గంలోని రెండు మండలాల లో ఉన్న గ్రామాలు రామారావు పల్లి,జయ్యారం, పుట్నూర్,గుడిపల్లి,సాగు,తాగునీరుఅందించాలన్నారు అలాగే డిఎంఎస్ టి ఫండ్ 200 కోట్లు,స్పెషల్ ఫండ్ 100 కోట్లు మొత్తం రామగుండం కార్పొరేషన్ కు 300 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీంతో పాటు అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్నారు. అలాగే పంచాయతీ రాజ్ తరపున 40 కోట్ల నిధులను కేటాయించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.

## కేశవాపురం గ్రామంలో ఆలయ పురోహితులకు ఘన సన్మానం...



ఖమ్మం/ తల్లాడ జనవరి 20( అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో గత 6 సంవత్సరాలు అత్యంత భక్తి శ్రద్దలతో ఆలయ సేవలు అందించి గ్రామ ప్రజల మన్ననలు అందుకొని పౌరహిత్యం నిర్వహించి అనంతరం శనివారం తనవ్యక్తిగత అవసరాల నిమిత్తం తమ స్వగ్రామం వెళుతున్న శ్రీనివాసన్ కుటుంబ సభ్యులను ఆ గ్రామ సర్పంచ్ అలేఖ్య అశోక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆలయంలో నూతన వస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి సాధం రమేష్, కమిటీ సభ్యులు చిన్నంశెట్టి శ్రీనివాసరావు,మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు ఖమ్మంపాటి వెంకటేశ్వరావు,హరి వెంకటేశ్వరావు, కట్టా శ్రీనివాసరావు వనిగండ్ల కోటేశ్వరావు,గ్రామ పెద్దలు చావా నరసింహారావు దంపతులు, వనిగండ్ల పిచ్చయ్య, ఏలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి లాప్టాప్ వితరణ..



ఖమ్మం/ వైరా జనవరి 20 (అక్షరంన్యూస్)

ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలోనూ వారి యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేయటంలోనూ వారి యొక్క కలలు నెరవేర్చటంలో లయన్స్ క్లబ్ వైరా ఎల్లవేళలా కృషి చేస్తుందని వైస్ డిస్టిక్ గవర్నర్ %××% నంబూరు మధు, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు బీ.టెక్ పూర్తి చేసుకొని ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తూ ల్యాప్టాప్ అవసరాన్ని గుర్తించిన వైరాలోని రాజశేఖర్ నగర్ కు చెందిన నిరుద్యోగిని వాడపల్లి దివ్యచంద్రిక కు 40 వేల రూపాయలు విలువచేసే లాప్టాప్ కంప్యూటర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మరియు లయన్స్ క్లబ్ వైరా వారి సహకారంతో అందచేస్తూ వారు మాట్లాడినారు . ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, జిఎం టి కోఆర్డినేటర్ యు. శ్యాంబాబు, రీజియన్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, తాటికొండ రాము ,రాయపూడి నారాయణ, మచ్చ రామారావు, గద్దె నీరజ, చెరుకూరి శ్రీనివాసరావు, శీలం పిచ్చిరెడ్డి, గుర్రం సీత, సుమతి, వాడపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ చైర్మన్ ఎండి అస్లాం



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 20: మండలంలోని మాదారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అస్లాం( ఖాదర్) ను రఘునాథపల్లి మండల మైనార్టీ సెల్ చైర్మన్ గా నియమిస్తూ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ జాఫర్ షరీఫ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నియామక పత్రాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపూర్ ఇందిరా చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు సందర్భంగా ఎండి అస్లాం( ఖాదర్ ) మాట్లాడుతూ త్వరలో జరిగేఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని అన్నారు, తన నియమాకానికి జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, రైతులకు ధన్యవాదాలు తెలిపారు

## గణిత బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 20(అక్షరం న్యూస్) శనివారం

తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో లో ఓదెల మండల కేంద్రం లో జిల్లా పరిషత్ పాఠశాల లో రామానుజం జన్మదినాన్ని పురస్కరించుకొని మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారుఈ పోటీ లో మండల పరిధిలోని అన్ని పాఠశాలల 10వ తరగతి విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన గరిగంటి అక్షిత ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల మొదటి బహుమతి గెలుపొందారు. సోమవారం ఈ నేపథ్యంలో పెద్దపల్లి లో జిల్లా స్తాయి లో జరగబోయే టాలెంట్ టెస్ట్ కు అర్హత పొందినట్టుగా ప్రధానోపాద్యాయురా లు వి పద్మ తెలిపారు. ఈ సందర్భంగా గణిత బహుమతులు పొందిన విద్యార్థులను ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మరియు గణిత ఉపాధ్యాయులు దాసరి అశోక్ అభినందించారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



రఘునాథపల్లి, జనవరి 20: రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు కింద పడి మండల కేంద్రానికి చెందిన సిరికొండ మురళీ చారి (35) శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. మురళీ చారి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడి ఉండవచ్చునని స్థానికులు తెలిపారు. మృతునికి భార్య బిందు, కుమారుడు అర్జున్, కుమార్తె లాస్య ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ని మర్యాదపూర్వం కలిసి డాక్టర్ లోకేష్ యాదవ్...



ఖమ్మం/తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్)

హైద్రాబాద్: గాంధీభవన్ లో కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన ఎమ్మెల్సీ గా ఎన్నికైన టిపిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ స్ట్రాటజీ నెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ కలిసి అభినందించి, పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## మానసిక వికలాంగులకు భోజనం పంపిణి చేసినా విద్యార్థిని..

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 20, అక్షరం న్యూస్.

మాహత్మా జ్యోతిబా పూలే అగ్రికల్చర్ కళాశాలలో ప్రవేశం లభించిన సందర్భంగా ప్రముఖ ఉర్దూ పాత్రికేయుల మహమ్మద్ అబ్దుల్ హకీమ్ కుమార్తె తజ్కియా షహజాది దేవుడికి ధన్యావాదాలు తెలుపుతూ తన సంతోష సమయాన్ని సుల్తానాబాద్ మానసిక వికలాంగుల పాఠశాలలో ని విద్యార్థుల మద్య వేడుకగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల లోని పిల్లలకు మద్యహన్నం భోజనంతో పాటు స్వీట్, పాయసం అందించారు. అబ్దుల్ హకీమ్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



ఖమ్మం/వైరా జనవరి 20 (అక్షరంన్యూస్)

వైరా టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ , కట్ల సంతోష్, పొదెల హరినాథ్, యడ్లపల్లి వీరయ్య చౌదరి, నండ్రు నాగరాజు, పణితి శ్రీను, చెరుకూరి కిరణ్, పల్లపు కొండలరావు, కర్నాటి హనుమంతరావు, జవాజి నాగరాజు, షైక్ ఇస్మాయిల్, మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కళారంగంలో సత్తా చాటుతున్న గాయని నిరోషా



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 20 (అక్షరం న్యూస్):

కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ సిసిసి ఆధ్వర్యంలో యువ గాయని మాడుగుల నిరోషా జేఎస్కే ట్యూన్స్ ఆధ్వర్యంలో "మారాలి మన బహుజన" పాట చిత్రీకరణ జనగామ జిల్లా కేంద్రంలో చిత్రీకరించారు. బహుజనుల ఐక్యతను కాంక్షిస్తూ 4 నిమిషాల పాటు నిడివిగల పాటను గాయని మాడుగుల నిరోష గానం చేశారు. గతంలో నిరోషా మాడుగుల రాష్ట్ర స్థాయి బంగారు బతుకమ్మ, తెలుగు వెలుగు జాతియ అవార్డు పొంది యువ రచయిత్రినిగా, గాయని గా పేరు గాంచారు. కళా సామ్రాజ్ఞ,కళా జ్యోతి అవార్డులను కైవసం చేసుకున్నారు. మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన నిరోషా తానే స్వయంగా గానం చేసిన ఈ పాటను అతి త్వరలో రిలీజ్ చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, సర్దార్ సర్వాయి పాపన్న, ప్రో.జయశంకర్ విగ్రహాల ఎదుట పాటకు అనుగుణంగా చిత్రీకరణ చేశారు. ఈ చిత్రీకరణ నేపథ్యంలో సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్,ప్రజా వైద్యులు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ,గుడికందుల కృష్ణ,పెట్లోజు సోమేశ్వరా చారి, అయిలా సోమనర్సింహ చారి,లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,పొగుల శ్రీనివాస్, కొట్టే శ్రీలత,బుదారపు లావణ్య, పొట్టబత్తిని శైలజ, డిఒపి నేనావత్ దశరద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ చేసిన సింగరేణి కార్మికులు లయన్స్ క్లబ్ సభ్యులు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్

రామగిరి మండలం రత్నపూర్ గ్రామ పంచాయతి పరిధి రాంనగర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జక్కుల బాబు తండ్రి జక్కుల ఐలయ్య నిరుపేద కుటుంబం కాగా వారు నిరుపేద కుటుంబం అని తన మిత్రులు లైన్స్ క్లబ్ ,సెంటినరీ కాలనీ సింగరేణి యువ బలగం టీంను సంప్రదించగా వెంటనే స్పందించి 50 కిలోల రైస్ పాటు 500 రూపాయలు అలాగే ఓసిపి టు పిట్ కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి గౌడ్ , ఉడుత ఓదెలు 1000 ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ మోల్మురి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ లైన్స్ క్లబ్ పేదలకు సహాయం చేయడం లో ముందు ఉంటుందని విషయం తెలియగానే లయన్ డాక్టర్ .శరణ్య స్పందించి 25కేజీ రైస్, సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు 50మంది గ్రూప్ గా ఏర్పడి ప్రతినెలా ఒకరికి 100 రూపాయలు చొప్పున జమ చేసి వచ్చిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందనీ అందులో భాగంగా సింగరేణి యువ బలగం టీం 25కేజీ రైస్ ఇవ్వడం జరిగింది. ఉత్పత్తి సాధనతో పాటు రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించడమే ధ్యేయంగా సింగరేణి యువబలగం పనిచేయడం జరుగుతుందని వారికి లయన్స్ క్లబ్ తరఫున అభినందనీయాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, సురేష్ మరియు సింగరేణి యువ బలగం టీం సభ్యులు బుడిగే క్రాంతి, మంద సురేష్, ఉయ్యాలా కుమార స్వామి,మేకల మారుతి ,ఉడత ఓదెలు,రెడ్డి భాస్కర్ ,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు ?

- లండన్‌లో సిఎం రేవంత్‌తో అక్బరుద్దీన్ భేటీ
- రాజకీయ చర్చకు దారితీస్తోన్న సమీకరణాలు



హైదరాబాద్,జనవరి20 (అక్షరంన్యూస్)

పార్మలెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాలు మారుతున్నాయి. లండన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డిని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కలవడం రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో అక్బరుద్దీన్ భేటీ కావడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని అక్బరుద్దీన్ కలవడం పట్ల రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బొటాబోటీ మెజార్టీ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చంటూ ప్రతిపక్షాలు హెచ్చరిక వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డిని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ కలవడం సహజంగానే కాంగ్రెస్, ఎంఐఎంలు పరస్పరం కలిసి నడుస్తాయన్న చర్చలను రేకేత్తించింది. ప్రస్తుతం అసెంబ్లీలో 119స్థానాల్లో కాంగ్రెస్‌కు 64, మిత్రపక్షం సీపీఐకి 1 స్థానం, ఎంఐఎంకు 7, బీజేపీకి 8, బీఆరెస్‌కు 39స్థానాలున్నాయి. బీఆరెస్, బీజేపీలు ప్రభుత్వాన్ని పడగొట్టే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా చేజారినా రేవంత్ ప్రభుత్వం మైనార్టీలో పడే అవకాశముంది. అలాంటి పరిస్థితుల్లో ఎంఐఎం మద్దతు కీలకంగా మారనుంది. సాధారణంగా మజ్లిస్ వ్యూహం అధికార పార్టీతో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండటం. కాంగ్రెస్ తోనూ అలాగే ఉంటుంది. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడేటప్పుడు మొహమాటాలు పెట్టుకోరు. ఏ స్థాయిలో అవకాశం వస్తే ఆ స్థాయిలో నిలదీస్తారు. కానీ బయట రాజకీయం మాత్రం భిన్నంగా ఉంటుంది. మజ్లిస్ పాతబస్తీలో తమ బేస్ ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. అందుకే తెలంగాణ అధికార పార్టీతో సన్నిహితంగా ఉండి.. పాతబస్తీలోకి అడుగు పెట్టకుండా చూసు కుంటుంది. మిగతా తెలంగాణ మొత్తం ఆ పార్టకి మద్దతుగా ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీకి అలాగే మద్దతుగా నిలిచింది. కేసీఆర్ మళ్లీ సీఎం అవడానికి చాలా మద్దతు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ విజయం సాధించింది.

ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. బీఆర్ఎస్ పాత్ర పరిమితంగా కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో పోటీ చేయాలన్న ప్రయత్నాలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో గల్లంతు అయ్యాయి. ఇప్పుడు మజ్లిస్ కు కాంగ్రెస్ తో సన్నిహితంగా ఉండటమే కీలకం. అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ ప్రచారం చేసినా ముస్లిం వర్గాలు బీఆర్ఎస్ వైపు కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గారని ఓటింగ్ సరళిని బట్టి అర్థమవుతుంది. అదిగాక బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పోరాడుతుంది. ఇండియా కూటమిని ముందుండి నడిపిస్తుంది. జాతీయ రాజకీయాలు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలు అన్నట్లుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో బీఆరెస్, ఎంఐఎంలు ఏదో ఒక పక్షంకు ఎన్నికల ముందు లేదా తర్వాతా మద్దతునివ్వక తప్పని పరిస్థితి తలెత్తవచ్చు. లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్‌ల మధ్య రాష్ట్రంలో త్రిముఖ పోటీ సాగనుంది. ఇంకోవైపు బీజేపీ, బీఆరెస్‌లు లోపాయి అవగాహనకు రావచ్చన్న ప్రచారం కూడా వినిపిస్తున్నది. తెలంగాణలో అధికార పార్టీగా కాంగ్రెస్ మెజార్టీ

సీట్లు గెలుచుకుని అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు గాలి వాటం కాదని చాటల్సిన అవసరముంది. ఇటు రాష్ట్రంలోనూ, అటు జాతీయ స్థాయిలోనూ కాంగ్రెస్ విజయానికి మైనార్టీ ఓటర్ల అండ కూడా అవసరమే. ఎంఐఎంకు కూడా బీజేపీ ఓటమే ప్రధాన లక్ష్యమంటుంది. అందుకు పరస్పర రాజకీయ ప్రయోజనాల నేపథ్యంలో కాంగ్రెస్, ఎంఐఎంలు భవిష్యత్తు రాజకీయాల్లో కలిసి సాగాలన్న ఆలోచనకు రావచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్, అక్బరుద్దీన్‌ల భేటీ జరిగి ఉండవచ్చని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి సాగినా ఆశ్చర్యం లేదన్న ప్రచారం సాగుతున్నది. అయితే మజ్లిస్ ఎప్పుడూ ఏ కూటమిలో నేరుగా చేరదు.. తెర వెనుక సహకారంకు మాత్రమే పరిమిత మవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం శాసన సభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు లండన్ నగరంలో పర్యటించారు. లండన్ షార్డ్ ను సందర్శించారు. అక్కడ నుండి లండన్ అర్బన్ లేఔట్, అభివృద్ధిని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. 72 అంతస్తుల పైభాగంలో, 309 మీటర్ల పొడవు ఎత్తు నుండి , నిండుగా ఉన్న థేమ్స్ నది లండన్ ఉత్తరం వైపు ప్రాచీన నగరంతో ఆధునిక పశ్చిమ భాగాన్ని ఎలా కలుపుతుందో పరిశీలించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, మూసీ రివర్ అభివృద్ధి చర్యల కోణంలోనే ఈ పరిశీలన చేశారు. అయితే దీని వెనుక రాజకీయం ఉందనే ప్రచారం సాగుతోంది.

## ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డుకు సన్మానం



ఖమ్మం)తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్)

ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు బి. కృష్ణయ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి , ఏఆర్ ఏసీపీ నర్సయ్య, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, ఖమ్మం జిల్లా హెూంగార్డ్ ఆఫీసర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఆలీ పాల్గొన్నారు.

## జిల్లాలో పకడ్బందిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 104 మందిపై కేసు నమోదు..
- రాత్రివేళలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం...నిర్జన ప్రాంతాలలో తనిఖీలు..
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం/ తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్)

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 104 మందిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు

నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని, బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినచట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.కమిషనరేట్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ.. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ....వీధుల్లో సంచరించడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

## అయోధ్యకు పలు దేవాలయాల నుంచి సహకారం

- మధుర, వారణాసి, ఉజ్జయినిల నుంచి ప్రసాదాలు
- ఇప్పటికే తిరుమల లడ్డూ ప్రసాదం చేరిక

**అయోధ్య,జనవరి20(అక్షరంన్యూస్)**

రాముడి ప్రాణప్రతిష్ఠకు సర్వం సిద్ధమైంది. రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో తిరుమల, ఉజ్జయిని, వారణాసి ఆలయాలు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల కోసం స్పెషల్ లడ్డులను సరఫరా చేస్తున్నాయి. ప్రస్తుతం అయోధ్య నగర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసిన ఒకటే మాటా.. ఒకటే బాటా. అందరి చూపు అయోధ్యలో కొలువుతీరబోతున్న ఆ రామయ్య మీదే ఉంది. ఈనెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రారంభోత్సవానికి ఇప్పటికే అయోధ్య రామ మందిరం ముస్తాబైంది. సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అర్చకులు, వేదపండితులు వైభవంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం కోసం వెయ్యి కళ్లతో ఎదుచూస్తున్నారు. రామ్ లల్లా విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యకు లక్ష తిరుమల శ్రీవారి లడ్డులను పంపిస్తుంది. 25 గ్రాములతో కూడిన లక్ష లడ్డులను ప్యాక్ చేసింది. వీటిని ప్రత్యేక విమానంలో అయోధ్యకు పంపనుంది. తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-1లో శ్రీవారి సేవకులు..ఒక్కో కవర్‌లో రెండు చిన్న లడ్డూలను ప్యాకింగ్ చేశారు. ఈ విధంగా మొత్తం 350 బాక్సులను సిద్ధం చేశారు. 350 మంది శ్రీవారి సేవకులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మొత్తంగా దాదాపు 3 వేల కేజీల బరువు ఉన్న శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని రేణిగుంట విమానాశ్రయం నుంచి అయోధ్యకు తరలించేందుకు పాలక మండలి సభ్యుడు ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు.అయోధ్య రామ మందిర ప్రారంభం నేపథ్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా వివిధ రకాల బహుమతులు రామయ్య చెంతకు చేరుతున్నాయి. తాజాగా మధ్యప్రదేశ్ నుంచి 5 లక్షల లడ్డూలు వెళ్లాయి. సుమారు 5 ట్రక్కుల లడ్డుల వెహికల్స్‌ను రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ జెండా ఊపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాళేశ్వర్‌లో 5 రోజులు శ్రమించి ఈ లడ్డూలను తయారు చేశారు. మరోవైపు మధురలోని శ్రీ కృష్ణ జన్మస్థాన్ సేవా సంస్థాన్ కూడా 200 కిలోల లడ్డూలను నైవేద్యంగా పంపుతుంది. ఇదిలా ఉంటే .. వారణాసి లార్డ్ విశ్వనాథ్ అండ్ మహాకాల్ కోర్టుల నుండి లడ్డూల పంపిణీకి పూనుకుంది. కాశీ విశ్వనాథ ఆలయం 3 లక్షల లడ్డూలను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉంది. కాశీ విశ్వనాథ ఆలయం ద్వారా మొత్తం 3 లక్షల లడ్డూలను పంపిణీ చేయడానికి సిద్ధం చేశారు. అయోధ్యలో రామ్ లల్లా పవిత్రోత్సవం.. విశ్వనాథ భగవానుడి భోగ్ ఆరతితో పాటు మధ్యాహ్నం 12:30 గంటలకు షెడ్యూల్ చేయబడింది. ఆరతి, లడ్డూల పంపిణీ ప్రారంభమై రాత్రంతా కొనసాగుతుందని.. కాశీ దేవాలయాల ద్వారా కూడా మహకాల్ లడ్డూలను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. దాదాపు 100 దేవాలయాలు ఒక్కొక్కటి 1,100 లడ్డూలను పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

## వైరాలో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన...



ఖమ్మం/వైరా జనవరి 20 (అక్షరం న్యూస్)

వైరా పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ ఫౌండేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో మేడి జాషువా అధ్యక్షతన ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు మొబైల్ క్యాన్సర్, బీపీ షుగర్, నోటికి సంబంధించిన పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుండి రోగులు అధిక సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను వారు శాలువాలు పూలమాలలతో సన్మానించారు. ఏదునూరు సీతారాములు, దార్న రాజశేఖర్, సైదులు, బత్తుల గీత, శ్రీనివాస్ దావీదు, రాధాకృష్ణ జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# 25న జాతీయ ఓటరు దినోత్సవం

- అదేరోజు జెఎన్‌టియులో అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై హాజరు
- ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్,జనవరి20 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో ఈనెల 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవాలకు –ఓటింగ్‌కు మించినదేదీ లేదు, నేను తప్పక ఓటేస్తాను అనే అంశాన్ని ఎంపిక చేశారు. కూకట్‌పల్లి జెన్‌టియు ఆడిటోరియంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈకార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైతారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థలు మొదలైనవాటిని కూడా భాగస్వాములను చేయాలని, ఉదయం 11 గంటలకు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ప్రతిజ్ఞ తీసుకునేలా ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. బూత్ స్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాలను నిర్వహించాలని డీఈఓలతో సహా సంబంధిత అధికారులందరికి రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నికల సంఘం కార్యక్రమాలపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఆయన ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విద్యాలయాల్లో డిబేట్లు, డ్రాయింగ్‌లు మొదలైన వాటిలో పోటీలు, అన్ని బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లు, బ్యానర్‌లను ప్రదర్శించడం, సెమినార్లు, వెబ్‌నార్లు, ప్రకటనలు, ప్రచారాలు మొదలైనవాటిని నిర్వహించడం వంటివి చేపట్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో పోస్టల్, రైల్వేలు, పంచాయత్ రాజ్ సంస్థల వంటి ప్రభుత్వ సంస్థలను, సామాజిక సేవా సంస్థలు, ఇతర

ప్రజాసంఘాలను కూడా నిమగ్నం చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారి స్థాయిలో కొత్త ఓటర్లను సత్కరించి, వారికి కొత్త ఓటర్ ఎపిక్ కార్డులు జారీ చేయాలని, ఈ కార్యక్రమాలకు వీలైనంత ఎక్కువ ప్రచారం కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు, ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, నైతిక ఓటింగ్, ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లవంటి వాటికి స్థానిక భాషల్లో ప్రచారం కల్పించడానికి సమాచారాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేయాలనీ, వాట్సాప్ గ్రూపులు, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వాటిని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల అమలుకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఈవోలందరినీ ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు సిఇఓ లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్, రోనాల్ రోస్, కలెక్టర్లు అనుదీప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

### ఓడ్నాల అజయ్ కాల్వ శ్రీరాంపూర్ రిపోర్టర్ 3 వేల రపాయలు
### మహాశివరాత్రి నెల అయోధ్య రాముని విగ్రహ ప్రతిష్టాపన ముందస్తు ఉత్సవాలు

- వివిధ వేషధారణలో అలరించిన విద్యార్థులు అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్






**పెద్దపల్లి టౌన్ జనవరి 20 అక్షరం న్యూస్ :** పెదపల్లి స్థానిక ట్రినిటి ప్రాథమిక పాఠశాలలో అయోధ్య రామ విగ్రహ ప్రతిష్టాపన ముందస్తు ఉత్సవాలు శనివారం రోజున నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చిన్నారులు సీతారాములు లక్ష్మణుడు హనుమంతుడు మొదలగు వేషధారణలో అలరించారు రామాలయ నమూనాను ప్రదర్శించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రినిటి విద్యాసంస్థల చైర్మెన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మరియు స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమతా రెడ్డి విచ్చేసి విద్యార్థులను అభినందించారు ఈసందర్భంగా దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కృషి ఫలితంగా నిర్మించబడిన రామ మందిరం భారత జాతి గర్వించదగిన విషయమని భారతదేశ మత సామరస్యానికి ప్రతీక అని తెలియజేశారు మానవ జాతి అవలంభించవలసిన నియమాలను శ్రీరాముడు తాను ఆచరించి ఆదర్శప్రాయుడైనాడు అని అన్నారు శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపనతో భారతదేశం రామరాజ్యమై విలసిల్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

### ఉర్దూ మీడియం స్కూల్ లో పేరెంట్ టీచర్స్ మీటింగ్




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 20, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణం లోని ఉర్దు మీడియం పాఠశాలలో శనివారం రోజు పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు.ఉపాధ్యాయురాలు శ్రీమతి సఫూర తబస్సుం, శ్రీమతి శాహిదా తబస్సుం, సహకారంతో విద్యార్థులు తమ పాకెట్ మనీతో బహుమతులను తయారు చేసి తల్లి దండ్రులకు అందించి స్వాగతం పలికారు. ప్రధాన థీమ్ మీటింగ్ ఇంపార్టెన్స్ ఆఫ్ గర్ల్ చైల్డ్"ప్రాముఖ్యత పై అమ్మాయిలకు అవగాహన కల్పించారు. విద్యార్థినుల తల్లి దండ్రులతో చదువు ప్రాముఖ్యత గురించి వ్యక్తిగతంగా వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ,తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### అవినీతిపై సమర శంఖం పూరిస్తున్న "అక్షరం"

- ప్రజా పక్షం ఈ "అక్షరం"దినపత్రిక
- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్
- అక్షరం దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్:** నిరంతరం ప్రజల సమస్యలపై ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ అవినీతిపై సమర శంఖం పూరిస్తూ అక్షరం దినపత్రిక ప్రజలలో తనదైన ముద్ర వేసుకుందని పెద్దపల్లి జిల్లా రెవిన్యూ విభాగం అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ పేర్కొన్నారు. ప్రారంభమైన అనతి కాలంలోనే నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ అక్షరం దినపత్రిక తన వంతు పాత్ర పోషిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో అక్షరం దినపత్రిక రూపొందించిన 2024 ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్ ను అదనపు కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే అధికారులకు ప్రోత్సహించే కథనాలు రాయడంలో అక్షరం పత్రిక ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ రంగంలో సరికొత్త కథనాలు అందిస్తూ వార్తాపత్రికల్లో తనదైన ముద్ర వేసుకుందని ఆయన ప్రశంసించారు. అలాగే అవినీతిపై సమర శంఖం పూరించడం కూడా అక్షరం దినపత్రిక తన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బలగం సినిమా ఫేం సత్య, అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్, పాల్గొన్నారు.

### ఆసుపత్రిలో చేరిన మాజీ ఎమ్మెల్యే



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 20, అక్షరం న్యూస్:** మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో హైదరాబాద్ లోని మెడికేర్ ఆసుపత్రి లో చేరగా.చికిత్స స్టంట్ సర్జరీచేయడం తో ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడ్డారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని, మెడికేర్ ఆసుపత్రి వైద్యులు ఒక ప్రకటన లో తెలిపారు

# నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలందించాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ప్రజావాణి, సిఎంఓ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి**
- **పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి**
- **కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మీ సేవా దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి**
- **ప్రజలకు అందే వివిధ సేవలపై తహసిల్దారులు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -20 అక్షరం న్యూస్:** ప్రభుత్వం ద్వారా ప్రజలకు వివిధ సేవలు నిర్దేశిత సమయంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఒకే అంశంపై ప్రజలు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రావద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ సేవలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదిక తయారుచేసి సమర్పించాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు.

ప్రతివారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను వారం రోజుల లోగా పరిష్కరించాలని, సంబంధిత దరఖాస్తుకు పరిష్కారం చూపలేని పక్షంలో ఆ కారణాలను తెలియజేస్తూ వారికి లేఖ రాయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ సూచించారు.

సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఒకే దరఖాస్తుపై పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా చూడాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మీ సేవల ద్వారా ప్రజలకు నిర్దేశిత సమయంలో సర్వీసులు అందే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఓటర్ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులకు కేటాయించాలని, క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి ఎప్పటి కప్పుడు ఓటరు నమోదు దరఖాస్తులను పరిష్కరించి సదరు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, తదితర ప్రతిపాదనలు మార్పులు ఏమైనా ఉంటే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, కలెక్టరేట్ కార్యాలయ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, డి.టి. ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **వేనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద**

**10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాల సాధనపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -20 అక్షరం న్యూస్:** 10వ తరగతి పరీక్షల్లో మన జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలని , విద్యార్థులు తప్పకుండా పరీక్షల్లో పాస్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే మన లక్ష్యం అని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులకు 10 జిపిఏ వచ్చినప్పటికీ, ఒక విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ఉండటమే కీలకమని కలెక్టర్ అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ ద్వారా ఉదయం పదవ తరగతి విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శులు సైతంగ్రామాలలో పదవ తరగతి చదివే విద్యార్థుల ఇంటికి ఉదయం పారిశుధ్య తనిఖీల సమయంలో వెళ్ళి పరిశీలించాలని, వారి తల్లిదండ్రులతో పిల్లల చదువుపై మాట్లాడి ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. పాఠశాలలకు విద్యార్థులు తప్పనిసరిగా రెగ్యులర్ గా రావాలని, అధికంగా తరగతులకు గైర్హాజరయ్యే విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు వెళు తున్నారని, ఆ సమయంలో స్థానిక సంస్థల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తమ పరిధిలో ఫాలో అప్ చేసి విద్యా శాఖ అధికారులకు సహకరించాలని అన్నారు. ప్రతిరోజు పాఠశాలల్లో అదనపు తరగతులు నిర్వహిస్తున్నామని వీటికి విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులను మూడు కేటగిరీలుగా విభజించామని, క్యాటగిరి ఏ లో చురుకైన విద్యార్థులు, కేటగిరి బీ లో సగటు విద్యార్థులు, కేటగిరీ సీ లో వెనుకబడిన విద్యార్థులు ఉన్నారని, కేటగిరీ సీ విద్యార్థులందరు తప్పనిసరిగా పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతున్నదని, ముఖ్యమైన పాఠ్యాంశాలతో కూడిన వర్క్ బుక్ టీచర్లు సిద్దం చేశారని, సీ కేటగిరీ విద్యార్థులు ఆ వర్క్ బుక్ పూర్తి స్థాయిలో ప్రిపేర్ అయ్యే విధంగా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో చూడాలని, ఇంటి వద్ద విద్యార్థులు చదువుకునేందుకు ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు విద్యార్థులపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్ లు, పంచాయతీ కార్యదర్శిలు, మండల పంచాయతీ అధికారులు, అధికారులు, పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **జాతీయ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సంతకాల సేకరణ**
- **మహిళా సాధికారత గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపెల్లి ప్రతినిధి , జనవరి 20 అక్షరం న్యూస్:** ప్రతి మహిళ సాధికారత సాధించే అంశంలో ప్రతి ఒక్కరూ తమ వంతు మద్దతు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 24న నిర్వహించు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే. అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని తమ వంతు పూర్తి మద్దతు తెలుపుతూ సంతకం చేశారు. అనంతరం మహిళా సాధికారత, బాలికా దినోత్సవం, బేటి బచావో బేటి పడావో గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డి.ఆర్.డి. ఓ. శ్రీధర్, డి.పి. ఓ. చంద్రమౌళి, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, తహశీల్దార్లు, ఇతర జిల్లా అధికారులు, డి. హెచ్. ఈ. డబ్ల్యూ. కో ఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత, సి. హెచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి, అకౌంటెంట్ ఎం. సమత, తదితరులు పాల్గొని సంతకాలు చేశారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **తడి, పొడి చెత్త ఇంటి వద్దే వేరు చేయడం పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**
- **గ్రామాల్లో డంప్ షెడ్లకు సిసి రోడ్డు మార్గం ఉండేలా చర్యలు**
- **ప్రతి గ్రామంలో వార్డుల వారీగా పారిశుధ్య ప్లాన్ రూపొందించాలి**
- **జి.పి.డి.పి జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -20 అక్షరం న్యూస్:** గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ఒకే రోజు మార్పు సాధ్యం కానప్పటికి నిరంతరాయంగా కృషి చేయడం వల్ల రాబోయే 6 నెలలు, సంవత్సర కాలంలో అద్భుత ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరం లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశం, జి.పి.డి.పి శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి గ్రామంలో నివసించే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా ఉండాల్సిన అవసరం ఉందని, జిల్లాలో పారిశుధ్య నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు, సిబ్బంది మంచి పనితీరు కనబరుస్తున్నారని, భవిష్యత్తు కాలంలో మరింత మెరుగైన దిశగా పారిశుధ్య నిర్వహణ చేయుటకు చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యత అంశం అని, ప్రతి గ్రామంలోని వార్డుల వారీగా పారిశుద్ధ్య ప్లాన్ రూపొందించుకోవాలని, మన దగ్గర అందుబాటులో ఉన్న పారిశుద్ధ్య సిబ్బంది, వాహనాల కదలిక మొదలగు అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో చెత్తను బయట వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి వార్డులో చెత్త సేకరించే ట్రాక్టర్ ఎప్పుడు వస్తుంది అనే అంశంపై ప్రజలకు అవగాహన ఉండే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్త బయటకు వేయకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. చెత్త సేకరణ సమయంలో తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలంటే తప్పనిసరిగా ఇంటి వద్ద నుంచే ప్రజలు తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాల్సి ఉంటుందని, తడి, పొడి చెత్తపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఒకే రోజు మార్పు సాధ్యం కానప్పటికి నిరంతరాయంగా కృషి చేయడం వల్ల రాబోయే 6 నెలలు, సంవత్సర కాలంలో అద్భుత ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు.

గ్రామంలో స్వయం ఉపాధి మహిళలు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధుల ద్వారా తడి, పొడి చెత్త వేర్వేరు చేయడం వల్ల కలిగే లాభాలు ప్రతి ఇంటికి ప్రచారం చేయాలని, తడీ, పొడి చెత్త వేర్వేరుగా ఎలా గుర్తించాలి అనే అంశాలపై ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. గ్రామంలో ముందస్తుగా ఉత్సాహవంతంగా పనిచేసే వార్డు సభ్యుల వార్డును ఎంపిక చేసి ఆదర్శవంతమైన వార్డుగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించడం వల్ల గ్రామ పంచాయతీకి ఆదాయం సైతం సమకూరుతుందని కలెక్టర్ తెలిపారు. తడి చెత్తతో ఎరువులు తయారు చేసి గ్రామంలోని రైతులకు తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని అన్నారు. ప్రతి మండలంలో రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసి పొడి చెత్తను సేకరించి పంచాయతీకి ఆదాయం సమకూర్చవచ్చని కలెక్టర్ అన్నారు.

గ్రామాలలో నిర్మించిన డంప్ షెడ్లకు అప్రోచ్ రోడ్డు ఉండాలని, లేనిపక్షంలో ఉపాధి హామీ నిధుల క్రింద సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల మండలాల వారీగా ప్రతివారం రివ్యూ సమావేశం నిర్వహించాలని, ప్రతి రెండు వారాలకు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి పురోగతి పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సి.పి. ఓ. రవీందర్, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శిలు మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం ని కలిసిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 20/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి సింగరేణిలో నూతన భూగర్భ గనులను తీసుకురావాలని సింగరేణి యాజమాన్యం బిడ్ లలో పాల్గొనే విధంగా యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని,కోల్ ఇండియా లో కార్మికులకు యాజమాన్యం చెల్లిస్తున్నటువంటి సింగరేణిలో పెర్క్స్ పై ఐటి మినహాయింపును అధికారులకు చెల్లిస్తున్న యాజమాన్యం కార్మికులకు కూడా చెల్లించే విధంగా చూడాలని ఇటీవల హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 149 మంది జూనియర్ అసిస్టెంట్ల ను విధుల్లోకి తీసుకోవాలని తదితర సింగరేణి కార్మికుల సమస్యల పైన వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.?

వారు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు ఈ సందర్భం గా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య,డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య,కె.వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్..



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 20/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండారు గోపీనాథ్ తండ్రి బండారు జనార్ధన్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా శనివారం నాడు ఆయన కుటుంబాన్ని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించారు.

ఈ సందర్భంగా జనార్ధన్ చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యనిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు దయాకర్,కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు గౌడ్,సొసైటీ అధ్యక్షులు బండారు శంకరయ్య,చిలువేరు సాయి,కళాధర్ లు పాల్గొన్నారు...

## ప్రతి ఒక్కరూ ఇంటిపై కాషాయ జెండా ఎగరవేయాలి.



**హనుమకొండ, పరకాల ,జనవరి 20,అక్షరం న్యూస్:** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలో నిర్మించిన రామ మందిరం బలరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ 22వ తేదీ సోమవారం రోజున ప్రతి ఒక్కరూ ఇంటిపై కాషాయ జెండా ఎగురవేసి బలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించి దైవ దర్శనం చేసుకొని సాయంత్రం ఇంటిముందు ఐదు దీపాలు వెలిగించి దీపావళి పండుగ జరుపుకోవాలని కోరడం జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ తన వంతు రామకార్యంగా 21వ వార్డులో నివాసం ఉంటున్న ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరవేయాలని ఆలోచనతో ఇంటి ముందు దీపావళి జరుపుకోవాలి అనే ఉద్దేశంతో ప్రతి కుటుంబానికి ఒక ధ్వజంతో పాటు దీపావళి కాకర పుల్లాలు వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇట్టి కాషాయ ధ్వజాలను స్థానిక మలకపేటలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కాటూరి జగన్నాథచార్యులు , శరత్ కుమార్ ఆచార్యులు, రాఘవాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి వార్డు ప్రయోలందరూ శ్రీ రాముని ఆశీస్సులతో సుభిక్షంగా సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని శ్రీరాములు శ్రీరామునికి పూజించినట్లు తెలిపారు 1116 ధ్వజాలు ఉచితంగా వార్డు ప్రజలతో పాటు పట్టణ ప్రజలకు వితరణ చేయును అన్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మరాటి నరసింహారావు, వెలిశెట్టి రాజేష్, పాలకుర్తి తిరుపతి, మెండు రాజశేఖర్, సూర్య, రాహుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**జఫర్ గడ్, జనవరి20, అక్షరంన్యూస్:** టీఎస్ యూటిఎఫ్ క్యాలెండర్,టేబుల్ క్యాలెండర్ లను మండల నోడల్ ఆఫీసర్ ఎండి పర్వాజ్ చేతుల మీదుగా మండలంలోని కూనూరు ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోరుకొప్పుల రాజు,వి శ్రీనివాస్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సంఘం ముందుంటుందని తెలిపారు.నూతన సంవత్సరంలో ఈ ప్రభుత్వమైన పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించాలని, బదిలీలను చేపట్టాలని పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పి.భాను ప్రకాష్, నాయకులు రవి, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, యాదగిరి,సిరాజుద్దీన్, ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, శంకర్,వేణుగోపాల్, స్వరూపారాణి, విజయశ్రీ, కరుణశ్రీ ,గిరిజకుమారి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయం ఏర్పాటు చేయండి

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరిన రామగుండం ఎమ్మెల్యే.
- 'ఖని' ఆర్టీసీ బస్టాండ్ ని మోడల్ బస్ స్టేషన్ గా పునర్నిర్మించండి.
- రవాణా శాఖ మంత్రిని కోరిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 20/అక్షరం న్యూస్:** గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ని మోడల్ బస్ స్టేషన్ గా పునర్ నిర్మించండి,ఆదాయ వనరుల కొరకు పెట్రోల్ బంకును ఏర్పాటు చేసి ఆర్టీసీకి ఆదాయం సమకూర్చండని రవాణా శాఖ మంత్రిని శనివారం హైదరాబాదులో ఆయన కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ కోరారు.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గత 30 సంవత్సరాల క్రింద నిర్మించిన ప్రజా రవాణా సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బస్టాండు శిథిలావస్థకు చేరుకున్నదని అలాగే గత 30 సంవత్సరాల కింద ఉన్న జనాభా ప్రతిపాదికన నిర్మించినటువంటి ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం అధిక మొత్తంలో ప్రయాణికుల రవాణా ఆర్టీసీ ద్వారా జరుగుతున్నదని అలాగే ఉత్తర తెలంగాణలోనే గోదావరిఖని ఆర్టీసీ బస్టాండు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అధిక ఆదాయాన్ని కలిగిఉన్నదని, నేటి జనాభా ప్రతిపాధిక కు అనుగుణంగాగోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ని మాడల్ బస్టాండ్ గా పునర్ నిర్మించాలని తద్వారా పారిశ్రామిక ప్రాంతానికి మెరుగైన సౌకర్యం వసతులు కల్పించబడతావని, అలాగే బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి వ్యాపార కార్యకలాపాలు జరిపినట్లైతే తద్వారా వచ్చే ఆదాయం టిఎస్ఆర్టిసి కి ఉపయోగకరంగా ఉంటుందని,అలాగే బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజల విద్యార్థుల సౌకర్యార్థం మెరుగైన విద్య సదుపాయం అందించాలంటే రామగుండం మండలంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మహాత్మా జ్యోతిరావ్ బాపూలే విద్యాలయాన్ని 35 కోట్లతో ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని తద్వారా విద్యారంగం అభివృద్ధి చెందుతున్నదని భావితరాలు మేధావులు అవుతారని రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండ ని రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి రాతపూర్వక వినతి పత్రము అందజేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆయా విభాగాల అధ్యక్షులు ప్రధాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.
- మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి నాగర్ కర్నూలు మెడికల్ కాలేజ్ ను సందర్శించిన వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.



**నాగర్ కర్నూల్ జనవరి 20(అక్షరం న్యూస్):** వైద్య కళాశాలకు సంబంధించి వచ్చే అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో మౌలిక వసతులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని వైద్య కళాశాల, మెడికల్ కళాశాలలను రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలోని శాసన సభ్యులు , జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఎప్పటిలోగా భవనం పూర్తి అవుతుంది ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన నాగర్ కర్నూల్ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో మరికొంత మంది వైద్య విద్యార్థులు కొత్తగా చెరనున్నందున విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో అవసరమైన మేరకు తరగతి గదులు, హాస్టల్ , ఇతర మౌలిక వసతులు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ తో సమన్వయం చేసుకొని టి.ఎస్.ఎం. ఐ.డి.సి, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలన్నారు.మెడికల్ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు.అంతకు ముందు జిల్లా ఆస్పత్రిని సందర్శించి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు, రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయం, భోజనం,పారిశుధ్యం పరిశీలించారు.ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో ఐ.సి.యు. యూనిట్, చిన్న పిల్లల . ఐ.సి.యు. , జనరల్ వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.రోగులకు మెను ప్రకారం భోజనం అందించాలని, ఆసుపత్రిలో చాలా ఇరుకుగా ఉన్నందున వాటిని మెరుగు పరచడానికి నిధుల ఆవశ్యకత పై ఆలోచిస్తామన్నారు.బి

ఇక్కడ ట్రామా యూనిట్ కు అవసరమైన సిబ్బంది, నిధుల పై త్వరలో కార్యాచరణ చేపడతామని తెలిపారు.

ఆసుపత్రిలో అన్ని సాంకేతిక మిషనరీలు ఉన్నాయని కానీ ఐ.సి .యు. లో సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయి వైద్యం అందటం లేదని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

స్పందించిన మంత్రి త్వరలో చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కె .దామోదర్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీ కృష్ణ, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జీవ హింస,మాంసం విక్రయాలను నిరోధించండి

- ఆర్ఎంసి కమిషనర్ కు విశ్వహిందూ పరిషత్ వినతి



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 20/అక్షరం న్యూస్:** అయోధ్య రామ మందిరంలో ఈనెల 22న రామ మందిర ప్రాణప్రతిష్ట జరగనున్నందున సోమవారం 22న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జీవ హింస చేయకుండా మాంస విక్రయాలు కొనసాగించకుండా నిరోధించాలని కోరుతూ శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. దేశ ప్రజలంతా సుఖశాంతుల కోసం కనుల పండుగగా శ్రీరామ గుడిని ప్రారంభిస్తున్న వేళ జీవ హింసచేయడం మహా పాపమని జీవహింస ఉండకుండా చూడాలన్నారు.ఈ పండుగ సంపూర్ణంగాకొనసాగేందు కు మూగజీవులు వధించకుండా మాంసాహార దుకాణాలలో ఎలాంటి జీవిని వధించకుండా విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బాధ్యులు అయోధ్య రవీందర్, మ్యాడగోని రవీందర్,అడిగొప్పుల రాజు,మ్యాడగోని అరవింద్,కందుగుల ఆకాష్ కుమార్,పొనగంటి శశికాంత్,ఎరుకల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీడీపీఓ డెబోరా సేవలు అభినందనీయం





**మహబూబాబాద్/మహబూబాబాద్/జనవరి 20/అక్షరం న్యూస్:** సేవయే పరమవధిగా తన వృత్తి ధర్మంలో రాణిస్తున్నారు మహబూబాబాద్ జిల్లా సిడిపిఓ/ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పోగుల డెబోరా.గత ఐదేళ్లు మానుకోట జిల్లాలోనే తన విధులు నిర్వహిస్తూ ఎన్నో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు.తన సేవ నీతితో ఉన్నతాధికారుల నుండి అభినందనలు సైతం అందుకున్నారు.ఐసిడిఎస్ సీడీపీఓగా జిల్లాలోనే ఉన్నత ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకొని,అనేక సేవలకు ప్రముఖుల నుండి సేవా పురస్కారాలను ప్రశంస పత్రాలను పొందారు.2015-16 సం?లో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నర్సంపేట పరిధిలో చేసిన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు బెస్ట్ సూపర్ వైజర్ గా ప్రకటించగా నాటి కలెక్టర్ రాహుల్ బొజ్జా చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.ఆ తర్వాత బదిలీ అనంతరం మహాబాబాద్ సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ మహిళలకు,గర్భిణి స్త్రీలకు,నిరుపేద ప్రజలకు నాణ్యమైన సేవలను అందించి మంచి అధికారినిగా గుర్తింపు తెచ్చుకున్నారు.సిడిపిఓ అంటే డెబోరా..డెబోరా అంటే సిడిపిఓ అనే పేరును ప్రజలలో తెచ్చుకున్న ఉద్యోగిగా మెదిలిపోయారు.ఇలాంటి సేవలకు గాను 2018-19లో ఉత్తమ సిడిపిఓ గా నాటి జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుని అధికారుల మన్ననలను పొందారు.ఎక్కడ విధులు నిర్వహించిన ఉత్తమ ఉద్యోగిగా రాణిస్తున్నారు పొగుల డెబోరా.ఐసిడిఎస్ అధికారిగా ప్రతినిత్యం విధులతో పాటు సామాజిక సేవలలో తనదైన ముద్ర వేసుకున్నారని డెబోరా ను పలువురు అభినందిస్తున్నారు.గర్భిణి స్త్రీలకు, బాలింతలకు,మహిళలకు,నిరుపేద ప్రజలకు ఈమె చేస్తున్న సేవలు మహబూబాబాద్ జిల్లాలో ఇలానే కొనసాగాలని ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు కోరుతున్నారు.ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న నినాదంతో నిరుపేదలకు తన సేవలను అందిస్తూ అండగా నిలుస్తున్నారు.ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిడిపిఓ డెబోరా తనకు వచ్చే నెలసరి వేతనం నుండి సొంత లాభం కొంత మానుకొని ఎంతోమందికి సేవ చేసేవారు.కరోనా మహమ్మారి సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తన విధులను నిబద్ధతతో నిర్వర్తించేవారు.ఇంత సేవా దృక్పథం కలిగిన సిడిపిఓ డిబోరా సేవలు మహబూబాబాద్ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ఈమె సేవలు ఈ జిల్లాలో కొనసాగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని సిడిపిఓ డెబోరాను మహబూబాబాద్ జిల్లాలో మళ్ళీ కొనసాగించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు..

# డిజిటల్ విద్య ద్వారా బోధన తో పరిజ్ఞానం

- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్:** డిజిటల్ విద్య ద్వారా బోధన తో పరిజ్ఞానం పెరుగుతుందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.రామగిరి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో లెర్నింగ్ ఇంటరాక్టివ్ ప్యానల్(డిజిటల్ పెద్ద టీవీ) ను శనివారం ఆమె ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందం అధ్యక్షతన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం జరగగా, ముఖ్య అతిథిగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు హాజరయ్యారు. పాఠశాల ప్రగతి, విద్యార్థుల అభ్యసనపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడం జరిగింది. బాల్య వివాహాల నిషేధంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సృజనాత్మక కృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఇంటరాక్టివ్ లెర్నింగ్ ప్యానెల్ మంజూర్ అయ్యిందని సర్పంచ్ తెలిపారు. నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎలక్షన్ కు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేయుటకు కావలసిన రూ.5వేల నగదును అందించుటకు ముందుకు వచ్చిన శ్రీ విశ్వేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రతి గదిలో గోడ గడియారంను బిగిస్తామని సర్పంచ్ పల్లె ప్రతీమ పీవీరావు హామీ



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఎం.ఎస్ వైస్ చైర్మన్ కొమలత, ఎస్ఎండీసీ మెంబర్ పీవీరావు, ఉపాధ్యాయ బృందం,

# మరిపెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభం





- మల్లారం,మర్రిపెల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీ పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
- ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 20 (అక్షరం న్యూస్):** మరిపెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభం అవుతున్నాయని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండలం మల్లారం,మర్రిపెల్లి గ్రామంల్లో కృతజ్ఞత ర్యాలీలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మల్లారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ జెండా గద్దెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన ప్రజానికానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంత గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణపడి ఉంటాను అన్నారు.. గతంలో ఉన్నట్టుగానే మీ ఇంటి బిడ్డగానే మీ మధ్యలో ఉంటూ మీకు సేవ చేస్తానని అన్నారు.. పేదప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేర 6 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్నీ అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వారికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు చేసి కనీసం మున్సిపాలిటీలకు కరెంట్ బిల్లు కట్టలేని దుస్థితిని తెచ్చింది అన్నారు. ఇక్కడ ప్రాంత సమస్యలపై ఆందోళన చేసిన వాడిగా ఇక్కడి రైతాంగానికి మేలు జరిగే మరి పెల్లి చెరువు రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు.. దీనివల్ల చాలా వరకు గ్రామాల్లో త్రాగునీటికి త్రాగునీటికి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యానికి అమలు చేయడం జరుగుతుందన్నారు.. అందులో భాగంగానే మొదటగా మహిళా తల్లులకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు జరిగిందని అన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యాలి..

- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి

**మెదక్ బ్యూరో/చిలిపి చెడ్/ జనవరి 20(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా చిలిపిచేడు మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అధికారులను కోరారు. చిలిపిచెడు మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జనవరి 20వ తారీకున నిర్వహించినటువంటి జిపిడిపి/బిపిడిపి సమావేశానికి నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరై 2023 -24 సంవత్సరానికి సంబంధించిన నిధులలో ఎంతవరకు మండలానికి సంబంధించిన పనులు పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా సిడిపి నిధులతో జరగాల్సిన పనులను ఎవరు కూడా ఆపే హక్కు లేదని ప్రతి పని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు అదేవిధంగా మధ్యలో ఆగిన బీటీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు తెలిపారు అదేవిధంగా చిలిపిచేడు గ్రామంలో నిరంతరం వెలుగుతున్నటువంటి ఎస్సీ కాలనీ వీధిలైట్లపై ఐదు రోజుల్లో పూర్తి చేయాలని లేదంటే ఊరుకునేది లేదని విద్యుత్ శాఖ వారికి తెలిపారు. ఇప్పటినుంచి మండలంలో జరిగే ప్రతి సమావేశానికి హాజరైతానని మండల కేంద్రానికి సంబంధించి మండలంలో రావలసిన అన్ని రకాల భవనాలను నిర్మించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ వినోదదుర్గారెడ్డి అధ్యక్షత వహించగా ఎంపీడీవో శశిప్రభ, ఎంపిఓ శరత్ కుమార్ రెడ్డి, ఏపీవో శ్యాం కుమార్, విద్యుత్ శాఖఏఈ రాంబాబు, పిఆర్ఏఈమధుబాబు, ఐకెపి ఎపిఎం ప్రేమలత,ఐసిడిఎస్



సూపర్వైజర్ సంతోషిమాత మరియు ఎంపీటీసీలు మల్లయ్య,సుభాష్ రెడ్డి, మల్లమ్మసంగాగౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులులక్ష్మీదుర్గరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పరశురాం రెడ్డి,యాదగిరి,బిక్షపతి నాయక్, మనోహరనరసింహారెడ్డి,ఇస్తారి, రాకేష్ నాయక్,శంకర్ నాయక్, స్రవంతిలక్ష్మణ్,స్వరూపవిట్టల్, కవితముకుందంరెడ్డి,మమత బాబు,స్వాతిజగన్రెడ్డి,గోపాల్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అశోక్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి,వైస్ చైర్మన్ రామచంద్రరెడ్డి,రైతు సమన్వయ కమిటీ రాజిరెడ్డి, యువనాయకులు రాజేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జి.ఐ.ఓ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్లు పంపిణీ





**భద్రాద్రి జిల్లా/ మణుగూరు /జనవరి.20/ అక్షరం న్యూస్:** ఆంగ్ల మాస నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని సృష్టికర్త అయిన అల్లాహ్ ను వేడుకుంటున్నానని గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ మణుగూరు పట్టణ అధ్యక్షురాలు హీనా సమ్రిన్ ఉద్బోధించారు. గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీనిని జి.ఐ. ఓ మణుగూరు పట్టణ అధ్యక్షురాలు హీనా సమ్రిన్ పాల్గొని పంపిణీ చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణ ప్రముఖ వైద్యులు సంగమిత్ర మరియు ప్రముఖ మహిళా న్యాయవాది కవిత పట్టణ ప్రముఖ విద్యాసంస్థ అయిన ఎక్సలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఖాదర్ ను కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను అందించారు. ఈ కార్యక్రమంలో జె.ఐ. హెచ్ మణుగూరు పట్టణ అధ్యక్షురాలు అస్మాఆలం , జవేరియా , కార్యకర్తలు ముబీనా పాల్గొన్నారు.



## గాలన్న పార్థివ దేహానికి పలువురు నాయకులు నివాళులు



**కరీంనగర్/సైదాపూర్,జనవరి20(అక్షరం న్యూస్):** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ భర్త బోడిగే గాలన్న పార్థివ దేహానికి పలువురు నాయకులు నివాళులు అర్పించారు.మండలంలోని బొడిగే గాలన్న స్వగృహం వెంకటేశ్వర్లపల్లి లో శనివారం బీజేపి రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి ఈటల రాజేందర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండుర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,బీజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, గాలన్న పార్థివ దేహాన్ని కి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ,పిల్లలు ఏడ్చిన తీరు పలువురినీ కంటతడి పెట్టించింది.అంత్యక్రియల్లో పలువురు పాల్గొని నివాళులు అర్పించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 20/అక్షరం న్యూస్:** ఎస్సి వర్గీకరణ పై భారత ప్రధాని నరేంద్రమోదీ కమిటీ వేయడాన్ని స్వాగతిస్తూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ముఖ్య అతిధిగా పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ ఎస్సి వర్గీకరణ పై ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయడం జరిగిందని ఈనెల 23న ఈకమిటి సమావేశం కానుందని మాదిగ సామాజిక వర్గాల వంటి షెడ్యూల్ కులాల ప్రయోజనాలు కాపాడేందుకు భారత ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని వారి వాటాను సమానంగా పొందేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలతో పాటు అదనంగా పేదప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు మోదీ ప్రవేశపెట్టరని వారు తెలిపారు.బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక, సుల్వా లక్ష్మి నర్సయ్య,జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్టల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్,జిల్లా కార్యవర్గసభ్యులు కొమిరే లక్ష్మణ్, నాయకులు పంగ రవి,ఇరుగురాల శివ కుమార్, గుండ్రతి మల్లయ్య,బంక రాజేష్,కదాసి శంకర్,అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెం నందు ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి విద్యార్థినీలకు లక్కీ డ్రిప్ ద్వారా ఎంపిక ప్రిన్సిపల్ : షేక్ నబీబి**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.19/ అక్షరం న్యూస్:** తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెం నందు 5,6,7 తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయి. మైనారిటీ విద్యార్థినిలు ఐదవ తరగతిలో దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపల్ షేక్ నబిబి ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈనెల 18 నుండి ఫిబ్రవరి 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడునని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి విద్యార్థినీలకు లక్కీ డ్రిప్ ద్వారా ఎంపిక చేయబడును. కావున కొత్తగూడెం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ షేక్ నబీబి కోరారు.7981792822, 8499030387, 7331170862, ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## వికలాంగుల కాలనీలో దగ్దమైన వరిగడ్డి వాములను సందర్శించిన కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.20/ అక్షరం న్యూస్:** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు వికలాంగుల కాలనీలో ముప్పల శ్రీనివాస్ అనే రైతు, తన ఇంటి ప్రక్కన వున్న ఖాళీ ప్రదేశంలో పశువుల మేత కోసం నిల్వ ఉంచిన, సుమారు 1.50 లక్షలు విలువైన మూడు వరిగడ్డి వాములు శు క్రవారం రాత్రి దగ్ధమైనాయి. దగ్ధమైన ప్రాంతాన్ని సందర్శించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు దగ్ధమైన ప్రాంతాన్ని సందర్శించి ఎమ్మార్వో నాగరాజుతో ఫోన్ లో మాట్లాడారు. వరిగడ్డి వాములు ధ్వంసం పట్ల కొత్వాల రైతుతో చర్చించి, విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, బండి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం భూమి పూజ



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 20/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతుగా కృషి చేయడం జరుగుతుందని కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. శనివారం కోకపేట్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతుల కోసం రౌండ్ టేబుల్ ఇండియా ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ సహకారంతో రూ.20 లక్షలతో నిర్మించాబోతునట్లు అదనపు తరగతి గదుల పనులను కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాములు, మాధవ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష



**నాగర్ కర్నూల్ జనవరి 20(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు నగర్ కర్నూల్ డిఇఓ గోవిందరాజులు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, బిజినపల్లి జడ్పీ హైస్కూల్లో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాలను డీఈఓ గోవిందరాజులు ప్రభుత్వ పరీక్షలు నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, వెంకటేశ్వర శెట్టి లు తనిఖీ చేశారు. విద్యార్థుల పరీక్షలకు నిర్వహించిన ఏర్పాట్లను విద్యార్థుల పరీక్ష నిర్వహణను ఆయన పరిశీలించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా 26 పరీక్ష కేంద్రాల్లో 6602 మంది విద్యార్థులకు గాను 5128 మంది విద్యార్థులు జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 14 74 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు గైరాజరైనట్లు గోవిందరాజులు తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ఎస్సై రఘుపతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) జనవరి 20:** యువత తమ బంగారు భవిష్యత్తు కోసం చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సిహెచ్. రఘుపతి అన్నారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మండలంలోని గబ్బెట గ్రామంలో జాగృతి పోలీసు కళా బృందం సభ్యులు శనివారం రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, గుట్కా గంజాయి తదితర మత్తు పదార్థాలతో యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలతో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో జాగృతి కళా బృందం ఇం చార్జ్ ఏఎస్ఐ నాగమణి, హెచ్సీ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారయణ, విక్రమ్రాజ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ పోటీలలో పథకాలు సాధించిన ఐ.పీ.ఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 20, అక్షరం న్యూస్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ప్రాతినిధ్యం వహించిన సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14,17 సంవత్సరాల బాలుర విభాగంలో వి శివప్రసాద్ సిల్వర్ మెడల్, ఎం సంప్రీత్ బ్రాంచ్ మెడల్ సాధించారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి చూపాలని పథకాలు సాధించడం అభినంద నీయమని, క్రీడలను ప్రోత్సహించడం లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్ ,శివ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి నరసింహారావు, స్వాతి దంపతుల కుమార్తె రిత్విక ఓనీల అలంకరణ వేడుక, కుమారుడు సాయి పంచ కట్టు వేడుక శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ రావు, తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటేశ్వరరావు హాజరై ఆ చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర రోశయ్య, గుమ్మా వలరాజు, గొడ్ల రవి తదితరులు ఉన్నారు.

# తల్లాడలో పత్తిని కొనుగోలు చేయాలని రైతులు ధర్నా...

**ఖమ్మం/తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్):** తల్లాడ స్థానిక సీసీఐ కేంద్రం వద్ద తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో పత్తిని కొనుగోలు చేయాలని రైతులు రోడ్డుపై బైఠాయించారు సీసీఐ అధికారులు వెంటనే కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం తల్లాడ లో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అనేక చీడపీడలను తట్టుకొని పండించిన పత్తిని అమ్ముకోవటానికి సిసిఐ కేంద్రం వద్దకు తీసుకువస్తే నిబంధనల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారు. పండించటం కన్నా అమ్మటమే కష్టమైంది రైతులకు ఈ సీజన్లో సిసిఐ కేంద్రం నవంబర్లో ప్రారంభమైంది. అప్పటినుండి ఇప్పటివరకు కేవలం 20 రోజులు మాత్రమే నామమాత్రంగా కొనుగోలు చేయడం వలన ఎప్పుడు సీసీఐ కేంద్రం తెరుస్తారో ఎప్పుడు రైతులు అమ్ముకోవాలని తెలియక రైతులు ప్రైవేటు వ్యాపారాలను ఆశ్రయించి నష్టపోతున్నారు గత రెండు రోజుల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిసి రైతులు సీసీఐ కేంద్రం వద్దకు పత్తి తీసుకొస్తే సిసిఐ అధికారులు తాళాలు వేసి వెళ్లారు మార్కెట్ అధికారులను రైతులు సంప్రదిస్తే సరైన సమాధానం లేని కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఈ ధర్నాలో రైతు సంఘం నాయకులు నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వరరావు,
పులి వెంకట నరసయ్య, దగ్గుల పుల్లారెడ్డి, దగ్గర సత్యనారాయణ రెడ్డి, మాసారపు లక్ష్మయ్య ఏరువ వెంకటయ్య ,ఇంటి వెంకటేశ్వర్లు, కొప్పాల నరసింహారావు, కటిక నరసింహారావు, దుగ్గిదేవర శ్రీనివాసరావు, అద్దంకి గురువులు తదితరులు పాల్గొన్నారు.



# భరోసా కేంద్రంలో కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- అర్హులైన మహిళా అభర్థులు దరఖాస్తులు చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.20/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహిళా భరోసా కేంద్రానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన మహిళా అభ్యార్థుల నియామకాల కొరకు దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. భరోసా సెంటర్ భద్రాద్రి కొత్తగూడెం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ నియామకం (01) వయస్సు 25 నుంచి35 వరకు విద్యార్హతలు ట్యాలి ఈఆర్పి మరేదైనా అకౌంట్స్ లో అర్హత మరియు సపోర్ట్ పర్సన్ నియామకం (02) వయస్సు 25 నుంచి35 పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ కలిగిఉండాలి , లీగల్ సపోర్ట్ పర్సన్ నియామకం (01) ఎల్.ఎల్.బి , ఎల్.ఎల్.ఎమ్ లో విద్యార్హతలు కలిగి ఉండాలి. అలాగే మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఏఎన్ఎం నియామకం (01) బిఎస్సి ,జి.ఎన్. ఎం .ఏ.ఎన్. ఎమ్ లలో తర్ఫీదు పొంది ఉండాలని ,పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల వద్ద నుండి




దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

సర్వీస్ రెగ్యులరైజేషన్ హక్కులు లేకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన భరోసా సెంటర్ కొరకు మహిళా ఉద్యోగులను భర్తీ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. అర్హులైన మహిళా అభ్యర్థులు 21.01.2024 నుండి 01.02.2024 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగ నియామకాలు ఒక సంవత్సరం కాల వ్యవధి కొరకు మాత్రమేనని,అనంతరం అదే కాల వ్యవధి ఆవశ్యకత మరియు బడ్జెట్ ప్రకారం ప్రతి సంవత్సరం పొడిగించ బడుతుందని అన్నారు. బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్, ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ మరియు తగిన పత్రాలన్నింటిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సెక్షన్ లో అందించాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేదీ 01.02.2024 సాయంత్రం 5 గంటల వరకు సమయం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ఇ.విజయ్ బాబు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమాచారం కొరకు షీటీమ్ ఎస్ఐ రమాదేవి ఫోన్ నెం. 8712682131కు సంప్రదించగలరని తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం..





**- ఖమ్మంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో భారీర్యాలీ..**
**- ర్యాలీలో పాల్గొన్న ఆర్టీవో గౌస్ పాషా, ఎంవీఐ శంకర్ నాయక్, వరప్రసాద్..**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 20 (అక్షరంన్యూస్):** సమాజంలో ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఖమ్మం రోడ్డు రవాణా శాఖ అధికారి ఎండి గౌస్ పాషా పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు భాగంగా ఖమ్మంలోని రవాణా శాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై, కార్లలో వివిధ వాహనాల్లో వెళ్తున్న డ్రైవర్లకు అధికారులు గులాబీ పూలు ఇచ్చి క్షేమంగా వెళ్లాలని సూచిస్తున్నారు. రోడ్డుపై ప్రయాణాలు చేసేటప్పుడు కుటుంబసభ్యులను, బాధ్యతలను గుర్తుంచుకోవాలని జాగ్రత్తగా నడపాలన్నారు. ఈ మాస ఉత్సవాలు ఫిబ్రవరి 14వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. మానవ తప్పిదాలు వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, యువత రోడ్డు భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షుని సన్మానించిన పేట అధ్యక్షులు

**మెదక్ బ్యూరో /పెద్ద శంకరంపేట/ జనవరి 20(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ను, పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా విట్టల్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన గడ్డం శ్రీనివాస్ ను శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ శాలువాతో సన్మానించారు.. మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రెండవసారి గడ్డం శ్రీనివాస్ ను నియమించినందుకు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం.. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు... ఆయన వెంట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మంగళ కృష్ణ .. నాయకులు సుభాష్ నాయక్ తదితరులు ఉన్నారు...



# వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ పి.ఒ.పి ఫాల్స్ సీలింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**హన్మకొండ జిల్లా /కెజిన్ ఫంక్షన్ హాల్ /అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కాంగ్రెస్ పార్టీకి వస్తున్నా ఆదరణ చూసి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై హన్మకొండ 50 డివిజన్ నుండి సుమారు 300 మంది తెలంగాణ పి.ఒ.పి ఫాల్స్ సీలింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కేజీన్ ఫంక్షన్ హాల్ లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో హమ్రాజ్, శంషాద్, జాకీర్, కమల్ అహ్మద్, జమాల్,. శాకీర్, రెహాన్, శాహజాద్, సూరజ్, ఇర్షాద్, మొహసిన్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు మొహమ్మద్ అఫ్సర్, కార్పో రేటర్లు మానస రాంప్రసాద్, నెక్కొండ కల్పన కిషన్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, బండారి జనార్ధన్ గౌడ్, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాళ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రహీం, చాంద్ పప్పు, కరీం, సద్దాం, చన్ను, మేదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609